

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 27 సెప్టెంబర్ 2025 పేజీలు 8


## అరబిందో ఫార్మాను ఆదివారం తగులబెడతా

- ఒక్కరోజులో అధికారులు చర్యలు తీసుకోని పక్షంలో అన్నంత పని చేస్తా
- అసెంబ్లీలో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదు
- తగులబెడతానని హెచ్చరించినా అరబిందో పట్టించుకోవడం లేదు
- రైతులకు అన్యాయం జరుగుతుంటే ఇక చూస్తూ ఊరుకోలేను
- అధికారులకు, అరబిందోకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అల్టిమేటం
- మీడియాకు ఫోటోలు, వీడియోల విడుదల





**జడ్చర్ల రూరల్, మేజర్‌న్యూస్:** అసెంబ్లీలో ఫిర్యాదు చేసినా, పలుమార్లు హెచ్చరించినా అరబిందో ఫార్మా కంపెనీ ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి కలుషిత జలాలను వదలడం ఆపడంలేదని, ఈ వ్యవహారంలో తక్షణం చర్యలు తీసుకోవడానికి కాలుష్య నియంత్రణ మండలికి ఒక్క రోజు టైమ్ ఇస్తున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అల్టిమేటం ఇచ్చారు. ఈ ఒక్క రోజులో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చర్యలు తీసుకోకపోతే ఆదివారం 11 గంటలకు అరబిందో ఫార్మా వద్దకువెళ్లి ఆకంపెనీని తగులబెడతానని హెచ్చరించారు. ప్రస్తుతం తన కుటుంబంతో కర్నాటక యాత్రలో ఉన్న అనిరుధ్ రెడ్డి ఈమేరకు ఒక వీడియోను శుక్రవారం మీడియాకు విడుదల చేసారు. పోలేపల్లి ఫార్మా సెజ్ లోని అరబిందో ఫార్మా కంపెనీ ముద్దిరెడ్డిపల్లి చెరువులోకి కలుషిత జలాలను వదులుతున్న కారణంగా పంటలు పండడం లేదని, చెరువులో ఉన్న చేపలతు కూడా చనిపోతున్నాయని తాను గతంలోనే అసెంబ్లీలో ఫిర్యాదు చేసినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పట్టించుకోలేదని చెప్పారు. ఈవిషయంలో అధికారులకు అరబిందో ఫార్మాకు మధ్య ఏ లాలూచీ ఉందో తనకు తెలియందన్నారం. మరోసారి కలుసిత జలాలను చెరువులోకి వదిలితే సహించేది లేదని, మరోసారి అలా చేస్తే అరబిందో ఫార్మా కంపెనీని తగుల బెడతానని గతంలోనే తాను హెచ్చరించానని గుర్తు చేసారు. అయినప్పటికీ తన హెచ్చరికలను పెడచెవిన పెట్టి అరబిందో ఫార్మా కంపెనీ మళ్లీ కలుషిత జలాలను చెరువులోకి వదులుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలను కూడా మీడియాకు విడుదల చేసారు. కలుషిత జలాలను చెరువులోకి వదలడం వెంటనే ఆపాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. అరబిందో పై చర్యలు తీసుకోవడానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు శనివారం ఒక్క రోజు గడువు ఇస్తున్నానని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈఒక్క రోజులో చర్యలు తీసుకోకపోతే ఆదివారం ఉదయం 11 గంటలకు తాను అరబిందో ఫార్మా వద్దకు వెళ్లి దాన్ని తగలబెడతానని హెచ్చరించారు. రైతులు నష్టపోతున్నా చూస్తూ ఊరుకొనే ఓపిక తనకు లేదన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు అరబిందో పై చర్యలు తీసుకుంటారో, లేక దాన్ని తగలబెట్టకతప్పని పరిస్థితి తీసుకొస్తారో వాళ్ల ఇష్టమని పేర్కొన్నారు.

## బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కాలేజీ నందు బతుకమ్మ సంబరాల్లో భాగంగా నిర్వహించిన బతుకమ్మ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సతీమణి బండ్లజ్యోతి హాజరయ్యారు. ప్రిన్సిపల్స్, బండ్ల జ్యోతి కి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. నర్సింగ్ కాలేజీ లెక్చరర్స్ విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే సతీమణి బతుకమ్మ ఎత్తుకొని తర్వాత బతుకమ్మ పాటలకు నృత్యం చేశారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ ముందుగా అందరికీ బతుకమ్మ, దేవి శరన్నవరాత్రుల , దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండగ ఆడపడుచులకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే పండగని తెలిపారు. బతుకమ్మ పండగ ముఖ్యం గ్గా దసరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా గౌరమ్మ ఆశీస్సులతో ప్రజలను చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ డైరెక్టర్ మధుమతి, జిల్లా ఆస్పత్రికి సూపర్డెంట్, నర్సింగ్ కాలేజీ లెక్చర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతి నిధి మేజర్‌న్యూస్:** ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రానున్న స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీ) 2025, రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు, ఏఆర్ఓలకు స్టేజ్ 1, స్టేజ్ 2 ఎన్నికల నిర్వహణపై శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్దగల బాలికల గురుకుల, కస్తూర్బా పాఠశాలల్లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో

## గ్రామీణ గ్రంథాలయాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

### - ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న మినీ గ్రంథాలయాలను యువతి యువకులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు, గురువారం సాయంత్రం మండలంలోని రాంరెడ్డిపల్లిలో ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డితో కలిసి గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు, అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ సిఎండి దూబే నాగర్ కర్నూల్ పార్లమెంట్లో కోటి రూపాయలతో 50 గ్రామీణ లైబ్రరీలను మంజూరు చేసినట్టు తెలిపారు, ఒక్కరోజే 15 చోట్ల గ్రంథాలయాలకు భూమి పూజ చేసినట్టు పేర్కొన్నారు, కొన్నినెలల్లోనే గ్రంథాలయం ఉపయోగం లోకి వస్తుందని చెప్పారు, ప్రజలు చైతన్యమవుతూ దేశంలో జరుగుతున్న విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు, యువతి యువతి, యువకులు గ్రూపు వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ గ్రూప్ ఫోర్ తదితర పరీక్షలు రాయడానికి గ్రంథాలయాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు, భవిష్యత్తులో రామ్ రెడ్డిపల్లి గ్రామంలో సొంత డబ్బులతో ఇందిరమ్మ మోడల్ ఇల్లును నిర్మించుకుంటానని ఎంపీ తెలిపారు,

మిగతా 2లో




## గ్రామీణ గ్రంథాలయాలను యువత సద్వినియోగం చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)



డిసిసి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రమణ రావు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య కాంగ్రెస్ మహిళా నాయకురాలు మామిళ్ళపల్లి శారద మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కర్నాటి యాదవ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడుకుంట్ల శ్రీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు చింత కృష్ణయ్య కోశాధికారి చీమల రా సందీప్ రెడ్డి అతినారపు లక్ష్మణ్ %ఎ% నిరంజన్ గుగ్గిల ప్రకాష్ మాజీ సర్పంచ్ సూర్య బాలా గౌడ్ బొప్పల్లి మల్లాచారి ఆర్ రాములు మాజీ ఎంపీటీసీ ఈశ్వరయ్య మల్లేష్ గౌడ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో రిట ర్నింగ్ అధికారుల పాత్ర కీలకం

(మొదటిపేజీ తరువాయి)

కలెక్టర్‌తో పాటుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, కావున ఆర్వోలు అత్యంత జాగ్రత్తగా తమ ఎన్నికల విధులను నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కరదీపికలో ప్రతి ఒక్క పేజీని తప్పకుండా చదవి, అర్థం చేసుకోవాలని సూచించారు. ఏమైనా అనుమానాలు ఉంటే శిక్షణలోనే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. పంచాయతీ రాజ్ చట్టం - 2018, అలాగే ఎన్నికల సంఘం హ్యాండ్ బుక్‌లో నిర్దేశించిన సూచనల మేరకు విధులను జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నామినేషన్లు, నామినేషన్లను అనుమతించడం, తిరస్కరించడం, నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియలు చాలా ముఖ్యమైనవని, ఆయా ప్రక్రియల నిర్వహణలో ఆర్వోలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఆర్వోలు ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి తారతమ్యాలు లేకుండా, పూర్తి పారదర్శకత పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, డీఈఓ గోవింద రాజులు, ఆర్వోలు, ఏఆర్ వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా కుంకుమార్చన పూజా కార్యక్రమం



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** అడ్డాకుల మండలంలో దసరా శరవన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు, మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన మంటపాలలో అమ్మవారి విగ్రహానికి ఘనంగా పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ శివాంజనేయ దేవాలయంలో శుక్రవారం పూజారి రాజేష్ ఆధ్వర్యంలో మహిళలు దుర్గామాత విగ్రహాన్ని శ్రీ మహాలక్ష్మీ మాతగా అలంకరించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమము నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో యువకులు, భవాని మాత మాలదారులు పాల్గొన్నారు.

## సాదా బైనామా దరఖాస్తుపై అభ్యంతరాలు తెలపండి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల రైతులు సాదా బై నామ నోటీసులపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 27 తేదీన తాసిల్దార్ కార్యాలయం కు లేదా ఆర్డిఓ కార్యాలయం కు దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ పాండు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు సాదా బై నామ ద్వారా భూమి కొనుగోలు చేసిన రైతులు 12-10-2020-10-112020 మధ్య మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి గ్రామపంచాయతీల ద్వారా నోటీసులు పంపిణీ చేసినట్లు తెలిపారు ఈ విషయంపై అభ్యంతరాలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ తెలిపారు.

## గ్రామంలో గంటగంటకు భగవద్గీత శ్లోకాలు



**మద్దూరు మేజర్ న్యూస్:** భగవద్గీత శ్లోకాలు నిత్యం ప్రజలు వినాలని కోట మైసమ్మ దేవాలయంలో గంట గంటకు భగవద్గీత శ్లోకాలు వచ్చే విధంగా మైక్ సిస్టం ఏర్పాటు కొత్తపల్లి మండల పరిధిలోని నిడ్జింత గ్రామంలో శుక్రవారం కోట మైసమ్మ దేవాలయంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గంటగంటకు భగవద్గీత శ్లోకాలు వచ్చే విధంగా మైక్ సిస్టం ప్రారంభించారు. సిస్టం ఏర్పాటుకు కృషిచేసిన అంజిలయ్యకు సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు, మత్స్య పారిశ్రామిక శాఖ సహకార సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అంజిలయ్య జేగ్గప్ప, వెంకటప్ప శ్రీనివాస్, జీవి,సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకెళ్లాలి : ఎస్పి

**పాలమూరు మేజర్‌న్యూస్:** రైతు ఉద్యమంలో ప్రత్యేక పాత్ర పోషించిన చాకలి ఐలమ్మస్ఫూర్తితో సమాజంలో మహిళల పాత్ర పెరగాలని ఎస్పీ.డీ.జానకి అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీసు శాఖ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలో వేసి ఘనంగా నివాళులుఅర్పించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి ఐపీఎస్ గారు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అదనపు ఏఆర్ ఎస్పీ సురేష్ కుమార్, డి.ఎస్.పి శ్రీనివాసులు, రుక్మిణి భాయి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామ్ రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య, నగేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

●కోయిల్‌కొండపోలీస్ స్టేషన్‌ను ఎస్పీ బీజానికి శుక్రవారం సందర్శించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేసి న్యాయం జరిగేలా చూడాలని,ప్రజలతో మర్యాద, ఓర్పుతో ప్రవర్తించాలి పోలీసు ప్రజల మధ్య నమ్మకం పెంపొందించాలన్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సైబర్‌క్రైమ్ ముప్పులపై అవగాహన కల్పిస్తూ, పిల్లలు, తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించేలా ప్రచారం చేయాలన్నారు.

## ముంపు ప్రాంతాలపై సమీక్ష

**పాలమూరు మేజర్‌న్యూస్:** అర్ధరాత్రి నుండి నిరంతర వర్షాలు కురుస్తుండటంతో మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో ఎస్పీ డి.జానకి శుక్రవారం స్వయంగా పరిస్థితులను పరిశీలించారు. మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త చెరువు పరివాహక ప్రాంతాలనుసందర్శించి, నీటివృద్ధిని సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచనలు జారీ చేశారు. ఈ రాత్రి కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. తదనంతరం జిల్లా స్థాయి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రాబోయే మూడు రోజులు అతి భారీ వర్షాలు ఉంటాయని హెచ్చరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ స్పందనతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రెస్క్యూ, రిలీఫ్ చర్యల్లో పోలీస్ అధికారులు, మున్సిపల్, రెవెన్యూ మరియు ఇతర శాఖల సమన్వయం అత్యంత కీలకమని గుర్తుచేశారు. సందర్శనలో మున్సిపల్ కమిషనర్ శ్రీ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఎస్పి శ్రీ వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ అప్పయ్యతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖిల్లాఘణపురం - పెద్దమందడి మండలాలను కలుపుతూ నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ మంజూరు

### - ప్రత్యేక దృష్టి సారించిన వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి

### - 121జిఓను జారీచేసిన ప్రభుత్వం

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఖిల్లా ఘణపురం, పెద్దమందడి మండలాలను కలుపుతూ ఒక నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే పెరుగుతున్న వ్యవసాయం, పంటల దిగుబడులను, అన్నదాతల రవాణా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వనపర్తి నియోజకవర్గ పరిధిలో కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు నిర్మాణం కోసం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఖిల్లా ఘనపురం, పెద్దమందడి మండలాలకు సంబంధించి నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు జారీ చేసింది ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణంతో పెద్దమందడి, ఖిల్లా ఘణపురం మండలంలోని అన్నదాతల ఇబ్బందులు తీరనున్నాయి త్వరలోనే రిజర్వేషన్ల ప్రాతిపదికన మార్కెట్ యార్డుకు సంబంధించిన కమిటీనీ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ మార్కెట్ యార్డ్ నిర్మాణానికి సంబంధించి అనుమతులు జారీ చేసేందుకు సహకరించిన ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహకు జిల్లా మంత్రులు వాకిటి శ్రీహరి కి, జూపల్లి కృష్ణారావుకు నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెగా వైద్య శిబిరం నిర్వహించిన వైద్యులు



**ఐజ మేజర్ న్యూస్ :** స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మెగా క్యాంపు నిర్వహించడం జరిగింది అని అన్నారు. ఈ వైద్య శిబిరములో భాగంగా గైనకాలజీ ఎముకలు, చెవి, ముక్కు, గొంతు సైకాలజీ స్త్రీలకు సంబంధించిన వ్యాధులు మరియు చిన్న పిల్లల జబ్బులు, కంటికి సంబంధించిన జబ్బులు జనరల్ డాక్టర్లు రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 300 మంది రోగులు వైద్య సేవలు తీసుకోవడం జరిగింది. ఈవైద్యశిబిరం విజయవంతమైనందుకు పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ విష్ణు వచ్చిన డాక్టర్లకు కృతజ్ఞతలతో పాటు సేవలు తీసుకున్న ప్రజలకు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల-అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల-అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల చదువు, ప్రవర్తన మరియు సాధన అంశాలపై తల్లిదండ్రులతో చర్చ జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ అంబాజీ, జూనియర్ లెక్చరర్లు బసయ్య, బాలు నాయక్, రాజు వేదికపై హాజరై, విద్యార్థుల బలాలు, బలహీనతలను గుర్తించి పరిష్కార మార్గాలను సూచించారు. ఈసమ్మేళనంలో తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, విద్యార్థులకు సరైన మార్గదర్శనం అందించేందుకు కలిసి పని చేయడం ముఖ్యంగా భావించారు. కార్యక్రమంలో కల్పన, రమాబాయి, మౌనిక, దీప్తి సహా పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సామాజిక తనిఖీ



**గండీడ్ మేజర్‌న్యూస్:** గండీడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉమ్మడి గండీడ్ మండలంలోని 49 గ్రామపంచాయతీల లో జరిగిన ఉపాధి హామీ పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. ఏపీడి ముసాయిదా బేగం,డివిఓ ప్రేమలత,అంబుడ్స్ పర్సన్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో 17వ విడత సామాజిక తనిఖీ కొనసాగుతుంది. గ్రామాలలో జరిగిన పనులపై తనిఖీ బృందం విచారణ చేపట్టి నివేదిక రూపొందించారు. 49 గ్రామ పంచాయతీలకు గాను 13 గ్రామ పంచాయతీలలో జరిగిన పనులపై సామాజిక తనికి మాత్రమే పూర్తి అయినది. మిగతావి శనివారం కొనసాగించనున్నారు. ఈ కార్యక్రమంలో గండీడ్ ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి, మహమ్మదాబాద్ ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఏపీవో హరిశ్చంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## జన గర్జన సభను విజయవంతం చేయాలి



**వంగూరు మేజర్ న్యూస్** ఆదివారం నిర్వహించే అచ్చంపేట జనగర్జన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నరేందర్ రావు కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేణు గౌడ్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని పోల్కంపల్లి గ్రామంలో జన గర్జన సభకు సంఘీభావంగా సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచడం లేదని విమర్శించారు. జన గర్జన సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఇట్టి సభకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ మమ్మద్ సుల్తాన్ డొక్కు పరుశరాములు రామస్వామి బత్తుల కృష్ణయ్య శ్రీను సందీప్ శేఖర్ వెంకటయ్య రాములు కొల్ల శేఖర్ రాజశేఖర్ సత్యం గౌడ్ రామలచ్చి రాజు జయపాల్ యాదవ్ అశోక్ కొల్లే రాజు గోపాల్ గౌడ్ నరేందర్ గౌడ్ మల్లయ్య గోపాల్ శ్రీను డొక్కు శివ కడారి శంకర్ వెంకట్ దాసు ఎర్రవోలు వెంకటయ్య దశరథం తదితరులు పాల్గొనారు.

## 15 రోజులైనా కనికరించని ప్రభుత్వం

### - భారీ వర్షంలో నిరసన తెలియజేస్తున్న వర్కర్స్
### - డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఏడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని జేఏసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టల్ వర్కర్లకు శాపంగా మారిన జీవో నెంబర్ 64ను రద్దు చేయాలని,పాత పద్ధతిలో వేతనాలు ఇవ్వాలని, కలిసవేతన చట్టాన్ని అమలు చేయాలని, గత 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతునిన వర్షం పడ్డట్టు విహరిస్తుందని, ఇప్పటికైనా వెంటనే చర్చలకు పిలిచి సమస్యను పరిష్కారం చేసే దిశగా అడుగులు వేయాలని, జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ అన్నారు. 15 రోజులుగా ఎక్కడికక్కడ హాస్టల్లో ముందు నిరసన తెలియజేస్తూ ఉంటున్న సమస్య పరిష్కారం చేసేదిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదని, దసరా పండుగలు మా కుటుంబం అంతా పస్తుల్లో ఉండాలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చర్చలకు వేచి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర నాయకులు భరత్ రాజు, రంజా, పద్మ, హాస్టల్ వర్కర్లు తదితరులు ఉన్నారు.

# గిరిజన రైతుల జోలికి వస్తే ఖబర్దార్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి

### - కాంగ్రెస్ రైతు వ్యతిరేకి ప్రభుత్వం...!
### - బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు నాయక్
### - యూరియా కోసం ధర్నా చేస్తే..!
### - రైతు సాయి సిద్దుపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా...?
### - మాజీ సర్పంచ్ గుడిబండ గోపి నాయక్



**బాలానగర్, మేజర్‌న్యూస్:** గిరిజన రైతుల జోలికి వస్తే ఊరుకునేది లేదని ఖబర్దార్ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి అంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలునాయక్ మరియు మాజీ సర్పంచ్ గోపి నాయక్ హెచ్చరించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని పిలుపునిచ్చిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు తాహసిల్దార్ కార్యాలయం చేరుకొని తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలు నాయక్, గోపి నాయక్, సుప్ప ప్రకాష్ తదితరులు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతన్నల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుందని, రైతు సాయి సిద్దుపై యూరియా కోసం ధర్నా చేస్తే వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారా ? అని వారు సూటిగా ప్రశ్నించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ని దామరచర్ల మండలంలో యూరియా కోసం రైతుల దర్నలో కొత్తపేట తాండాకు చెందిన ధనవత్ సాయి సిద్దు యూరియా కోసం ధర్నా చేస్తే ! వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి స్టేషన్ కి తీసుకొచ్చి అకారణంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించినందుకు ? నిరసనగా తాము ఆ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఈమెరకు బాలానగర్ మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసి నిరసన వ్యక్తం చేశారు. సిద్దు నాయక్ కుటుంబ సభ్యులను పోలీసులు అడ్డగోలుగా బూతులు తిట్టారని,? సభ్యసమాజం తలదించుకునేలా ఎస్సై వ్యవహరించారని మండిపడ్డారు. వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి పైన చట్టరీత్యా చర్యలు తీసుకొని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గిరిజనులపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీనాయకులకు అండగా నిలుస్తూగిరిజనులపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఇటువంటి ఎస్ఐలను తక్షణమే విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ ప్రెసిడెంట్ సుప్ప ప్రకాష్, బాలానగర్ మండల పార్టీ బీసీ సెల్ ప్రెసిడెంట్ గుడిసెబాలయ్య, బాలానగర్ మండలపార్టీ సీనియర్ నాయకులు నేనావత్ జగన్ నాయక్, కేతిరెడ్డి పల్లి మాజీ ఎంపీటీసీ నాగేందర్ నాయక్, ఊటుకుంట తాండ మాజీ సర్పంచ్ మంజు నాయక్, గుడి బండ తాండ మాజీ సర్పంచ్ గోపి నాయక్, బాలానగర్ మండల ఉపసర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు తెప్ప మణి , బాలానగర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్‌వైస్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్, బాలానగర్ మండల పార్టీ నాయకులు, రతన్ నాయక్, గోపి నాయక్, రవీందర్ నాయక్, రవి నాయక్, రాజు నాయక్, రాము నాయక్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హెూం గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### : అదనపు ఎస్పీ రియాజ్




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షే మాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన రెయిన్ కోట్స్, స్వెటర్స్ నీ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో హెూంగార్డ్ ఆఫీసర్స్ కి అదనపు ఎస్పీ రియాజ్ ఉల్ హక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంత ర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవల ను అందిస్తున్నారని అన్నా రు.ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నా రన్నా రు. హెూమ్ గార్డ్స్ అధికా రులు, సిబ్బంది ఎవరి కైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని ఎస్పీ దృష్టిలో ఉంచి పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నిరంతరం రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి వర్షాకాలంలో అత్యవసర సమయాలలో రెయిన్ కోట్స్, స్వెటర్స్ ఎంతగానో ఉపయో గపడతాయన్నారు.విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నిబంధ నలు ఉల్లగింస్తే భవిష్యత్తులో శాఖ పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని వివరిం చారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసింహ, హెూమ్ హోర్డ్స్ ఇంచార్జి ఆర్ ఎస్ ఐ మద్దయ్య,ఆర్ ఎస్ ఐ లు శిరీష, కృష్ణ చైతన్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఈనెల 28 29లలో ఒలంపిక్ సీనియర్ టెన్నికాయిట్ పోటీలు



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.ఎన్. వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ నెల 28, 29 లలో, హైదరాబాద్ ఎల్బి స్టేడియం ఒలంపిక్ భవన్ దగ్గర జరుగు సీనియర్ టెన్నికాయిట్ పోటీలు,ఎంపికలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర టెన్నికైట్ రింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం, జిల్లా అధ్యక్షురాలు బి. దీప ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ... టెనికైట్ క్రీడలలో ఆసక్తి గలఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నారాయణపేట, వనపర్తి, గద్వాల్, నాగర్ కర్నూల్ సీనియర్, మహిళలు, పురుషులు రాష్ట్రస్థాయి టెన్నికైట్ రింగ్ బాల్ పోటీలలో ఆధార్ కార్డ్, టెన్త్ మెమో,4 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, క్రీడా దుస్తులు ధరించి పాల్గొనాలని నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొను వారు, 23 సంవత్సరాల లోపు వారు అర్హులని బి .దీప తెలిపారు. క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి, అక్టోబర్ 8 నుండి 10 వరకు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో జరుగు జాతీయ స్థాయి టెన్ని కైట్ పోటీలకు పంపుతామని ఆమె తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 77 02 71 31 39 ను సంప్రదించగలరు. తెలంగాణ టెన్నికాయిట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా బి.గోపాలం రిటైర్డ్ పి ఈ టి ని, నియమించినట్లు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రాకేష్ అగ్రవాల్, పి.ఎన్. వెంకటేష్ ద్వారా సమాచారం అందినట్లు, బి.గోపాలం తెలుపుతూ, ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు అవకాశం ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, టెన్నికాయిట్ క్రీడను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేసి, ఆ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి,మెరుగైన శిక్షణ ఇచ్చి జాతీయస్థాయి పోటీలకు పంపుతానని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు.


## ST.MARY'S COLLEGE OF EDUCATION (B.Ed)

Padmavathi colony, Mahabubnagar.509001, (Afflicated to Palamuru University)

### B.Ed-2025-27 SPOT ADMISSIONS

The Following Candidates allotted by convener Ed-CET 2025, Who has not Reported in the college till date He/ She has to report the college on or before **29-09-2025,** otherwise his/her admission will be treated as cancelled and all the vacancy will be filled with eligible candidates in spot Admission on **30-09-2025 at 10:00 AM to 5:00 PM** in the college premises.
The Ed-CET 2025 qualified a candidates are infomed to attend the spot admissions counseling with original certificates and fee

**NOT REPORTED CANDIDATES**

| S. NO. | H.T.NO. | RANK | NAME | CATEGORY | METHODO LOGY | Alloted Category |
|---|---|---|---|---|---|---|
| 1 | 2524303098 | 6957 | K HEPSHIBA | SC Group - 2 | BIO-SCI | REG OPEN_OU_GEN |
| 2 | 2514107473 | 9042 | B ANITHA | BC-B | BIO-SCI | REG_BCB_OU_FEMALE |
| 3 | 2524202011 | 13029 | SAKALI NIHARIKA | BC-A | BIO-SCI | REG_BCA_UNR_FEMALE |
| 4 | 2514304698 | 13359 | MOHMMAD GOUSIA BEGUM | BC-E | BIO-SCI | REG BCE OU GEN |
| 5 | 2524107068 | 14478 | MUDAVATH HASINI | ST | BIO-SCI | REG ST OU_GEN |
| 6 | 2514309957 | 1599 | PALLE SANDYA | BC-D | MATHS | REG_OPEN_OU_FEMALE |
| 7 | 2515101162 | 3772 | FAIZA KHANUM | OC | MATHS | REG_OPEN_OU_GEN |
| 8 | 2524308796 | 12081 | ANEMONI SRINIDHI | BC-D | MATHS | REG BCD OU GEN |
| 9 | 2524111409 | 16012 | NISHATH BEGUM | BC-E | MATHS | REG_BCE_OU_GEN |
| 10 | 2514304587 | 18612 | VADIKALA PRASAD | BC-A | MATHS | REG_BCA_OU_GEN |
| 11 | 2514403045 | 20083 | RAMAVAT SUBHASH | ST | MATHS | REG_ST_OU_GEN |
| 12 | 2524109052 | 6028 | T GOUTHAMI | SC Group - 3 | PHYSICS | REG_OPEN_UNR_GEN |
| 13 | 2524104038 | 12571 | KONDAVONI ANITHA | BC-D | PHYSICS | REG BCA OU FEMALE |
| 14 | 2524107291 | 12796 | MOGILI SHIREESHA | BC-D | PHYSICS | REG BCA OU_GEN |
| 15 | 2514113024 | 28533 | PULLEDHULA CHINNARI | SC Group - 2 | PHYSICS | REG SC2 OU GEN |
| 16 | 2515101013 | 8250 | GUJJULA SWAPNA | BC-A | SOCIAL | REG_OPEN_UNR_GEN |
| 17 | 2514108211 | 17229 | T JAMUNA | SC Group - 2 | SOCIAL | REG_SC2_OU_FEMALE |
| 18 | 2514113328 | 21635 | K NAGARJUN | BC-D | SOCIAL | REG_BCD_OU_GEN |
| 19 | 2524112895 | 22260 | CHAKALI VINODHA | BC-A | SOCIAL | REG_BCA_OU_FEMALE |
| 20 | 2524308005 | 24758 | KATRAVATH BHAGYASREE | ST | SOCIAL | REG_ST_OU_FEMALE |
| 21 | 2514304411 | 25389 | B KIRAN MAI | BC-D | SOCIAL | REG_BCD_OU_GEN |
| 22 | 2514101064 | 25845 | J PRAVALIKA | BC-B | SOCIAL | REG BCB OU FEMALE |

**Left Over=11+Not Reported=22, Total =33**
**Note:-Left over vacancy filled on 30-09-2025**
**Contact:-9000624135,9966414566,9052808858**

**SECRETARY & CORRESPONDENT**

## మహాలక్ష్మి దేవి అవతారంలో అమ్మవారు దర్శనం



**లింగాల,మేజర్‌న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజు శుక్రవారం మండలంలో వైభవంగా కొనసాగాయి. మండల కేంద్రమైన లింగాలలోని మార్కెట్లో ప్రత్యేక మండపంలో కొలువుతీరిన దుర్గామాత అమ్మవారు మహాలక్ష్మి దేవిగా భక్తులకు అనుగ్రహించారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ అర్చకులు ధరూరు రామాచార్యులు మంత్రోచ్ఛరణల మధ్య సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. భక్తులు అమ్మవారికి ముదురు గులాబీ వస్త్రాన్ని సమర్పించారు. కలువ, పారిజాత పూలతో కలువ పారిజాత పూలతో అమ్మవారికి పూజించి, పూర్ణం బూరెలను నైవిద్యంగా సమర్పిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రమైన లింగాలతో పాటు వివిధ గ్రామాలలో మండపాలలో కొలువుతీరిన దుర్గమాత విగ్రహాల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించి పూజలు చేశారు. అమ్మవారి దీక్ష స్వీకరించిన యువకులు, చిన్నారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భ్రమరాంబగుడి దేవాలయను దర్శించుకుని అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే దంపతులు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారంఅచ్చంపేట పట్టణంలోని శ్రీ భ్రమరాంబ దేవాలయాల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవస్థాన కమిటీ సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ దంపతులను శాలువా కప్పి సన్మానించారు. శ్రీ పోచమ్మ తల్లి ,బొడ్రాయి ఉత్సవాలలో పాల్గొనీ సేవా కార్యక్రమాలు నిర్వహించిన వారికి అంబ గుడి దేవస్థానం కమిటీ తరఫున ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతుల చేతుల మీదుగా సన్మాన కార్యక్రమంలో శాలువా కప్పి మెమెంటో కప్పి మెమెంటో అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు , మహిళలు అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కౌన్సిలర్ ఆకుల లావణ్య వెంకటేష్, నాయకులు కార్యకర్తలు అభిమానులు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయఅవార్డు అందుకున్న ఎర్రమళ్ళ మొగిలన్న



**మదనాపురం మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా మదనపురం మండలంకొన్నూరు గ్రామానికి చెందిన తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్" ఎర్రమల్ల మొగిలన్న మరో విశిష్టమైన గౌరవాన్ని అందుకున్నారు. కోల్ కతా హౌరాలో వరల్డ్ చారిటీ వెల్ఫర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన " డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకోవడం జరిగింది. కొన్నూరు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ప్రెసిడెంట్ నీళ్ల మన్యం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు అందరూ కలిసి శాలువతో సన్మానించి ఎర్రమళ్ళ మొగిలన్నకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇలాంటి అవార్డులు ఇంకా భవిష్యత్తులో ఎన్నో అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కొన్నూరు గ్రామ ప్రజలు డాక్టర్ మొగిలన్నకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కోశాధికారి కె.రాజు, మాజీ సర్పంచ్ సుక్క జగన్, సిడిసి డైరెక్టర్ దుంపగడ్డల నాగరాజు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ మెంబర్ దుంపగడ్డల చెన్నయ్య ,దుంపగడ్డల శాంతి కుమార్ ,బుచ్చన్న, దుంపగడ్డల మన్యం నీళ్ల బుచ్చన్న, ఎర్ర చిన్న అంజన్న, కనగల కృష్ణ ,ఎర్రన్న గారి శివకుమార్, బుగ్గపల్లి గోపాల్ పాల్గొనడం జరిగింది.

# అరుణమ్మ కృషితోనే వెనుకబడిన జిల్లాగా నారాయణపేట గుర్తింపు

## - వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్యాకేజీ






**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దేశంలో నారా యణపేట వెనుకబడినజిల్లా గా కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇటీవల దేశంలోనే వెనుకబడిన ప్రాంతాలుగా 100 జిల్లాల పేర్లతో జాబితా ను విడుదల చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.కేంద్రం విడుదల విడుదల చేసిన జాబితాలో తెలంగాణ నుంచి వ్యవసా యం రంగంలో నారాయణ పేట జిల్లాను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది.ఈ జిల్లాను వ్యవసాయ రంగంలో అభివృ ద్ధి చేసేందుకురాబోయే ఆరేళ్ల వరకు జిల్లాలోని వ్యవసాయ అవసరాలకు, పనిముట్లకు, యంత్రాలు, మిషనరీ, ఇతర అవసరాలకు భారీగా కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించనుంది. నారాయణపేట జిల్లా ను వెనుకబడిన జిల్లాగా ఎంపిక చేసినందుకు పాలమూరు ఎంపి డి కే అరుణ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నా పార్ల మెంట్ నియోజక వర్గం పరిధిలోనీ నారాయణపే టను ఎంపిక చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మరో అరెల్లపా టు జిల్లా రైతాంగానికి భారీగా నిధులు, వ్యవసాయ రుణాలు, పరికరాలు, ఆధునికర ణకు భారీగా నిధులు ఇవ్వనుందని అన్నారు. దీనితో జిల్లా బిజెపి నాయకులు అరుణమ్మకు దేశ ప్రధానికి అభినందలు తెలిపారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సక్సెస్

## - మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నరసింహులు ఉద్ఘాటన



**కోడేరు, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాలతో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల కోడేరు నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు అధ్యక్షత వహించగా, కళాశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి, ప్రగతి, నివేదికను కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు భరోసా మాదే అంటూ కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించారు. తల్లికి వందనం కార్యక్రమంలో తల్లిదండ్రులకు పాదపూజ నిర్వహించి వారి భక్తి భావాలను విద్యార్థులు చాటుకున్నారు. అదే సమయంలో తల్లిదండ్రులు వారిని ఆశీర్వదిస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. కళాశాల సిబ్బంది తల్లిదండ్రులకు అల్పాహారాన్ని అందజేసి బతుకమ్మ సంబరాలు నిర్వహించి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మావతమ్మ, రమేష్, ప్రవీణ్, వెంకన్న, రఫీఖ్ పాషా, నాగుల్ మీరా, బొజ్జ్య నాయక్, రవి నాయక్, మరియు కళాశాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు వెంకటమ్మ, లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని దిగ్విజయం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల సత్తా చాటాలి

## - సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్



**మక్తల్, మేజర్‌న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల సత్తా చాటాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా సగర సంఘం ముఖ్యుల సమావేశం శుక్రవారం మక్తల్‌లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరై మాట్లాడాతూ నారాయణపేట జిల్లాలో సగరులు నివాసమున్న ప్రతి గ్రామంలో సర్పంచ్ గా, ఎంపీటీసీ గా పోటీ చేయాలని, పోటీ చేసే అభ్యర్థులకు రాష్ట్ర సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. బిసి కులసంఘాల నాయకులతో మాట్లాడి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు.అక్టోబర్ 12 న జిల్లా నూతన కార్యవర్గం నారాయణపేట జిల్లా సగర సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటుకు అక్టోబర్ 12 న సర్వసభ్య సమావేశం నిర్వహించాలని జిల్లా సగర సంఘం ముఖ్యులు రాష్ట్ర అధ్యక్షులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అన్ని గ్రామ సంఘాల కమిటీలు ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య సగర, రామాపురం హనుమంత్ సగర, ఆంజనేయులు సగర, అనంత ప్రసాద్ శేఖర్ సగర, వెంకటేష్ సగర, రామకృష్ణ సగర, శంకర్ సగర, మహేష్ సగర తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్



**మహబూబ్ నగర్, మేజర్‌న్యూస్:** జిల్లా లో నిర్మాణంలో ఉన్న బోధనా ఆసుపత్రి భవనాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం పరిశీలించారు. వెయ్యి పడకల బోధన ఆసుపత్రి భవనం ప్లాన్,నిర్మాణం ప్రగతి గురించి తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాలు అభివృద్ధి సంస్థ ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు.తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాలు అభివృద్ధి సంస్థ ఈ ఈ వేణుగోపాల్, ఏ. ఈ.శరత్ చంద్ర తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి భజన పోటీలు

**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** చిన్న చింతకుంట మండలంలోని కురుమూర్తి గ్రామంలో దేవి శరన్న వరాత్రుల పురస్కరించుకుని శ్రీ వీరాంజనేయ భజన మండలి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి భజన పోటీలు. ఈనెల 28 ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ భజన బృందం పేరు నమోదు చేసుకోగలరని శ్రీ వీరాంజనేయ భజన మండలి నిర్వాహకులు తెలిపారు ఈ భజన పోటీల నియామకాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రతి భజన బృంధం నందు 10 నుండి 15 మంది సభ్యులు ఉండాలని భజన బృంధం వారు వాయిద్య సహకారాన్ని స్వంతంగా సమకూర్చుకొవాలి. భజన బృందం వారు అంకితం ఉన్న కీర్తనలు మాత్రమే ఆలపించాలి (సినిమా, రికార్డింగ్ పాటలు ఆలపించరాదు. ఆధార్ కార్డు తప్పని సరి, భజన భృంధంలో స్వంత గ్రామం వారు మాత్రమే ఉండాలి. తుది నిర్ణయం న్యాయనిర్ణేతలదే బాధ్యత అన్నారు. సంప్రాదాయ వస్త్రాధరణ ధరించవలెను. ఈ భజన పోటీలలో పాల్గొనే వారికి భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు 28 వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు మీ భజన బృందం పేరు నమోదు చేసుకోగలరన్నారు. మొదటి బహుమతి రూ 10,016, రెండవ బహుమతి రూ 6,016, మూడవ బహుమతి రూ 4,016, నాలుగవ బహుమతి రూ 2016 లు ఉంటాయని తెలిపారు. ఈనెల 29 సోమవారం మ 3-00 గంటలకు ఈ క్రింద కనపర్చిన మొబైల్ నంబర్లు 9705174351, 9441627351, 9591376843, 9848322154 సంప్రదించాలని శ్రీ వీరాంజనేయ భజన మండలి నిర్వాహకులు తెలిపారు.

## మద్యం దుకాణాలకు టెండర్లకు దరఖాస్తులు మొదలు కానున్నాయి



**కోస్గి మేజర్ న్యూస్:** నూతన మద్యం విధాన పాలసిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యం టెండర్లకు ఆహ్వానం పలుకుతుం దని కోస్గి అబ్కారీ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కోస్గి సర్కిల్ పరిధిలో సుమారు 14 మద్యం దుకాణాలకు 2025-27సంవత్సరానికి కొత్త టెండర్లు వేయనునట్లు ఆయన తెలిపారు. కోస్గిలో 4,మద్దూర్ లో 3,దామరిగిద్ద లో 2,గుండుమాల్ లో 1,కొత్తపల్లి లో 1,మహ్మదబాద్ లో 1,నంచర్ల లో 1,గండిడు లో 1 షాప్ చొప్పున టెండర్లు వేయనునట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ ,ఎస్టీ,గౌడ్,కులాలకు రిజర్వేషన్ల ప్రకారం షాపులు కేటాయించినట్లు తెలిపారు.కొత్త దుకాణాలకు టెండర్ల కోసం ఆసక్తి గల వారు నేటి నుండి మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలు పొంది కొత్త షాపులకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంతో విద్యార్థులకు మేలు



**కోడేరు, మేజర్ న్యూస్:** మీడియా మరియు ఎంటర్టైన్మెంట్ అండ్ బ్యూటీ, వెల్నెస్ పరిజ్ఞానంతో భవిష్య త్తులో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని కోడేరు మండలమోడల్ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ కె రాఘవేందర్ అన్నారు. మోడల్ పాఠశాల మరియు కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వృత్తి విద్యలో భాగంగా ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ కె రాఘవేందర్ మాట్లాడుతూ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ బ్యూటీ అండ్ వెల్నెస్ ద్వారా విద్యార్థులకు ప్రయోగపూర్వ పరిజ్ఞానం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులుజీవితంలో సొంతంగా ఎదిగేందుకు ఎంతగానో మేలు జరుగుతుంది అన్నారు.ఈఇంటర్న్షిప్ ప్రోగ్రాంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి



**అలంపూర్ మేజర్న్యూస్:** అలంపూర్ ఐదవ శక్తిపీఠం శ్రీ జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వర స్వామివారిని శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి కుటుంబంతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా స్వామివారి అభిషేకం, అమ్మవారి చండీహెూమంలో పాల్గొన్నారు. అనంతరం దేవస్థానం వారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అర్చకుల చేత తీర్థప్రసాదాలు అందజేసి శేషవస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జోగులాంబ దేవస్థానం ధర్మకర్తలు అడ్డాకుల రాము, చంద్రశేఖర్ రెడ్డి, జి. పులందర్, కాంగ్రెస్ నాయకులు నరసింహ, ఎస్. బుచ్చన్న పాల్గొన్నారు.

## గ్రామాలలో నీట మునిగిన పంటలు

**నవాబుపేట్ మేజర్న్యూస్:** గత రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు, మండలంలోని వివిధ గ్రామాలలో, పలు రకాల పంటలు నీట మునిగి దెబ్బతిన్నాయి.దీంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, జొన్న, కంది, ఇతర పంటలన్నీ నీట మునిగాయి.మండల వ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు నిండు కుండలను తలపిస్తున్నాయి. భారీ వర్షాలకు కొన్నిచోట్ల కుంటలకు గండ్లు పడుతున్నాయి. కొన్ని గ్రామాలలో రోడ్లు నీటి ఉధృతికి కొట్టుకపోయి ప్రమాదకరంగా మారాయి.పలు గ్రామాలలో రోడ్ల పైన నీరు ప్రవహిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రాబోయే మూడు రోజులు వర్షాలు ఉన్నందున ఏమి జరుగునో అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## అంతర్ రాష్ట్ర బైక్ దొంగల ముఠా అరెస్ట్ రిమాండ్‌కి తరలింపు

### - డీఎస్పీ నల్లపు లింగయ్య




**మక్తల్ మేజర్న్యూస్:** ముగ్గురు నిందితులు రాత్రి వేళల్లో ఇంటి ముందర పార్కు చేసిన బైక్లను దొంగతనం చేసి ఇతర రాష్ట్రాల్లో గుర్తుతెలియని వ్యక్తులకు తక్కువ రేటుకు బైకులను అమ్మి అక్రమ లాభాలు పొందుతూఆ డబ్బులను విలాసవంతంగా జల్సాలు చేస్తుంటారని అట్టి నిందితులను మక్తల్ పోలీసులు పట్టుకుని రిమాండ్ కు తరలించడం జరిగిందని పత్రికా సమావేశంలో డీఎస్పీ ఎన్ లింగయ్య వివరాలు వెల్లడించారు.మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రెహమానియ కాలనీలో ఇంటి ముందు పార్కు చేసిన బైకు దొంగతనానికి గురైందని శ్రీ బిలాల్ ఉర్ రెహమాన్ ఫిర్యాదు పై కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపియస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎన్ లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సీఐ రామ్ లాల్,యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి లు దర్యాప్తు ప్రారంభించగా శుక్రవారం మక్తల్ శివారులో వాహనాల తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు రెండు షైన్ బైక్లను తీసుకొని పోతుంటే అనుమానాస్పదంగా కనిపిస్తే పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా వారు ఏ1 కుంచీ కోరం ఎల్లప్ప %ం/శీ% ప్రసాద్, వయస్సు 33 , మారుతి నగర్ ఖైరతాబాద్ హైదరాబాద్ చెందిన వ్యక్తి ఏ2 సన్న దుర్గప్ప అలియాస్ దుర్గేష్ %ం/శీ% గంగప్ప వయస్సు 36 సం.లు ఏ3 షంషుద్దీన్ %ం/శీ% మహమ్మద్ వాజిద్, వయస్సు 28 సం.లు , బైక్ మెకానిక్, బసవేశ్వర్ నగర్, సోలాపూర్, యాద్గిరి, కర్ణాటక. వీరు రాత్రి వేళలో ఇంటిముందలో ఉన్న బైకులను తాళాలు విరగొట్టి ఈజీగా బైకులను దొంగతనం చేసి ఏ3 ద్వారా బైకులను అమ్మి డబ్బు సంపాదించేవారు. వీరు బ్లాక్ కలర్ షైన్ బండ్లను ఎక్కువగా దొంగతనలు చేశారు అని, వీరు మక్తల్, మరికల్, కృష్ణా, ఐజ, సైఫాబాద్, హైదరాబాదు లో పలు బైకులు దొంగతనం చేశారని ఒప్పుకున్నారు అని వారి వద్ద నుండి 05 షైన్ బైక్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వాటి విలువ సుమారు 04 లక్షలు ఉంటుందని అట్టి బైక్లను స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు.ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులు మక్తల్ సీఐ రాంలాల్, ఎస్సైపై. భాగ్యలక్ష్మి రెడ్డి, కృష్ణ ఎస్సై నవీద్ క్రైమ్ పోలీసులు.ఏయస్ఐ శంకరయ్య, పిసి లు అశోక్, శ్రీకాంత్, శశిధర్, భరత్, సంపత్ లను అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుంది అని డిఎస్పి తెలిపారు.

## మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన కల్పించాలి

### - జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించి, నారాయణపేట జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో మాదకద్రవ్యాల నిషేధం (యాంటీ నార్కోటిక్)పై ఏర్పా టు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడు తూ ప్రభుత్వం డ్రగ్స్ పై సీరియస్ గా ఉందని మన జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా రైతు తన పొలంలో గంజాయి సాగు చేస్తున్నట్లు రుజువు అయితే అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకో వడంతో పాటు ప్రభుత్వ పరంగా లబ్ది చేకూరే సంక్షేమ పథకాలన్నీ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏ ఈ వో లు క్షేత్రస్థాయి పరిశీల న కు వెళ్ళి గంజాయి సాగు పై నిఘా పెట్టేలా ఆదేశించాలని అదనపు కలెక్టర్ డీ ఏ వో జాన్ సుధాకర్ ను ఆదేశించా రు. జిల్లాలోని అన్ని జూనియ ర్, డిగ్రీ కళాశాలలతో పాటు జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల్లో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, ఆయా కమిటీల నేతృత్వంలో మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. మహా నగరాలలో పాఠశాలల విద్యార్థులకు చాక్లెట్ రూపంలో మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నారని చెప్పారు. మన జిల్లాలో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ,జూనియర్ జూనియర్ కళాశాలలోనే కాకుండా పాఠశాలలలోనూ మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సమావేశంలో డి.ఎస్.పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ మక్తల్, ఊట్కూర్ లో గంజాయి పట్టుకుని కేసులు నమోదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలోని జూనియ ర్, డిగ్రీ కళాశాలలలో పాటు మిగతా విద్యా సంస్థలలో కూడా డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా మని చెప్పారు. పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులే కాకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నిషేధాన్ని జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో జరిగే ప్రతీ కార్యక్రమంలో మాదకద్ర వేల నిషేధ అంశాన్ని ఒక సబ్జెక్టు గా పెట్టుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీ.ఐ.ఈ.వో సుదర్శన్, వైద్య శాఖ అధికారి బిక్షపతి, కలెక్టరేట్ సీ సెక్షన్ అధికారిని అఖిల ప్రసన్న, ఎక్సైజ్ ఎస్.ఐ, తదితరులు పాల్గొన్నారు.

## ఐజ అంతరాష్ట్ర రహదారినీ పట్టించుకోని అధికారులు : జిల్లా బిజెపి నాయకులు



**ఐజ మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి,కంపాటి భగత్ మరియు స్థానిక నాయకులతో కలిసి, పోలోని వాగు బ్రిడ్జి పరిసర ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా అయిజ %-% ఎమ్మిగనూరు అంతర్రాష్ట్ర రహదారిపై పోలోని వాగు బ్రిడ్జి మరియు రహదారి నిర్మాణం దశాబ్ద కాలంగా కొనసాగుతూ, ప్రజలకు నరకయాతనగా మారింది. చిన్నపాటి వాన పడినా వాగు ఉధృతంగా ప్రవహించి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రోగులు, విద్యార్థులు, వృద్ధులు ప్రాణాలను పణంగా పెట్టినా కూడా ఈ వాగు దాటలేని పరిస్థితి ఏర్పడుతోంది. బిఆర్ఎస్ %-% కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజల ప్రాణాలతో జూదం ఆడుతున్నాయి. ఎన్నోసార్లు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా, ప్రజలు రాస్తారోకోలు, వంటవార్పు నిరసనలు చేసినా కూడా ఈ ప్రభుత్వాలకు కళ్ళు తెరవలేదు. ప్రజల కష్టాలను ఎగతాళి చేస్తూ, అధికార కుర్చీ కోసం మాత్రమే పోరాటం చేస్తున్నారు. ప్రజల నుంచి పన్నుల రూపంలో కోట్ల రూపాయలు వసూలు చేస్తూనే, అత్యవసర పనులు మాత్రం చేయకపోవడం ప్రజలపై చేసిన ఘోర వంచన. దశాబ్ద కాలంగా బిఆర్ఎస్ మోసం %-% కాంగ్రెస్ వంచన తప్ప ప్రజలకు ఎలాంటి ఊరట లేదు. పలు కోట్ల రూపాయల ప్రాజెక్టులు, పీఆర్ స్టంట్లతో హడావుడి చేస్తూ, ప్రజల ప్రాణ సమస్య అయిన పోలోని వాగు బ్రిడ్జి, అంతర్రాష్ట్ర రహదారిని మాత్రం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ, చిన్నచూపు చూస్తున్న ఈ ప్రభుత్వాలు ఇకపై తప్పక ప్రజల కోపాన్ని ఎదుర్కోవాల్సిందే. ప్రజలపై చిన్నచూపు చూస్తూ, అంతర్రాష్ట్ర రహదారిని పట్టించుకోని కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వాలు ఇకపై ప్రజల ఆగ్రహానికి గురికావాల్సిందే , ఏదో ఒక రోజు ప్రజా ఆగ్రహ జ్వాలల్లో ఈ ప్రభుత్వాలు తగలబడతాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు వీరయ్య చారి, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, కిసాన్ మోర్చా అయిజ పట్టణ అధ్యక్షులు వీరేష్ గౌడ్, కే.రాజశేఖర్, ఖుషి టి.నరసింహులు, మాధవాచారి, బసన్న గౌడ్, జి.రాజు, వీర రాఘవరెడ్డి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబడిన జిల్లాగా ఎంపిక చేయడం వల్ల హర్షం



**నారాయణపేట మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నారాయణ పేట జిల్లాను దేశంలో వెనుక బడిన జిల్లాగా గుర్తించడంతో రానున్న రోజుల్లో జిల్లాకు మహర్దశ పడుతుందని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒకప్రకటన లో తెలిపారు.జిల్లాను ఎంపిక చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ,కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ఎంపి డికె.అరుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మరో అరెళ్లపా టు జిల్లా రైతాంగానికి భారీగా నిధులు ,వ్యవసాయ రుణా లు, పరికరాలు, ఆధునికర ణకు భారీగా నిధులు ఇవ్వనుందని అన్నారు.

## ఎంపి అరుణమ్మకు అభినందనలు

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం నారాయణ పేట జిల్లాను దేశంలో వెనుక బడిన జిల్లాగా గుర్తించడంతో రానున్న రోజుల్లో జిల్లాకు మహర్దశ పడుతుందని నారాయణపేట జిల్లా బిజెపి అధ్యకుడు సత్య యాదవ్ ఒకప్రకటన లో తెలిపారు.జిల్లాను ఎంపిక చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు.ఈ సంద ర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ఎంపి డికె.అరుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మరో అరెళ్లపా టు జిల్లా రైతాంగానికి భారీగా నిధులు, వ్యవసాయ రుణాలు, పరికరాలు, ఆధునికర ణకు భారీగా నిధులు ఇవ్వనుందని అన్నారు.

## ఊట్కూర్‌లో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా

### -లక్ష్మీదేవి అవతారంలో భవాని అమ్మవారి అలంకారం ఆకర్షణ



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** శరన్నవరాత్రి ఉత్సవాలు ఊట్కూర్ మండల కేంద్రంలోని భవాని మందిరంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల ఐదవరోజు శుక్రవారం అమ్మవారు లక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా నాణేలతో రూపొందించిన ఆభరణాలు, హారాలు, కుండలతో అలంకరించగా, అవి దర్శనార్థులను ఆకట్టుకున్నాయి. పెద్దసంఖ్యలో భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో అమ్మవారి దైవదర్శనం చేసుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎస్ఎస్‌కె సమాజ్ అధ్యక్షులు అశోక్‌కుమార్ చౌదరి, ఉపాధ్యక్షులు, సమాజ్ సభ్యులు మరియు స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వట్టిపల్లి ఉపాధ్యాయునికి ఉత్తమ అవార్డు పునస్కారం




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు బరిగెల జయపాల్ కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది, శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బిర్లా ఆడిటోరియం హైదరాబాదులో గురువారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం చేతుల మీదుగా ఉపాధ్యాయుడు జయపాల్ ను శాలువాల తో ఘనంగా సన్మానించి ఉత్తమ సేవ పురస్కారం అందజేశారు, జైపాల్ ఉత్తమ సేవలను గుర్తించి పురస్కారం ప్రధానం చేశారు, ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తదితరులు ఉపాధ్యాయుడు జయపాల్ కు అభినందనలు తెలిపారు.

## ఐదవ రోజు ధనలక్ష్మి అలంకరణతో అమ్మవారు దర్శనం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయంలో ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 37 వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండగ కొనసాగుతున్నాయి. శుక్రవారం 5రోజు ధనలక్ష్మి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలు, దంపతలచే సామూహిక కుంకుమార్చన, వేద పారాయణం, విష్ణు సహస్రనామ పారాయణం, సాంస్కృతిక కార్యక్రమలు, సుధాకర్ రావు ధ్యానం వల్ల ఉపయోగం గురించి అవగాహన కల్పించారు. డిప్యూటీ తహశీల్దార్ రాఘవేందర్ రెడ్డి ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆనంతరం దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ అయినను శాలువాతో సత్కరించారు, ఆనతరం నైవేద్యం సమర్పించడం పెద్ద మంగళహారతి, భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవిలు తెలిపారు. ఆదేవిధంగా సాయంత్రం 6 గంటలకు సత్య సాయి సేవా బృందంచే రుద్రాభిషేకం కార్యక్రమం ఉంటుందని, కోలాటాలు, దాండియా మంగళ హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించినట్లు జూలూరి రమేష్ బాబు, గండె రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శిలు గుండ్ల రేవంత్, డినితిన్, కోశాధికారి లు పి గిరిబాబు, సంబ తరుణ్, ఆర్యవైశ్య మహాసభ సంఘం మండల పట్టణ అధ్యక్షులు, ఆర్యవైశ్య అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ప్రేమ్ కుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం,ఇటిక్యాల మండలం,షాబాద్ గ్రామానికి చెందిన నాగరాజు, సరోజమ్మ దంపతుల మొదటి కుమారుడు ప్రేమ్ కుమార్,చిన్నతనం నుండే ఎన్నో కష్టాలు పరిస్థితులను ఎదుర్కొని కృంగిపోకుండ చదువుకోడానికి సరైన వసతులు లేకున్నా జీవితంలో ఏదైనా సాధించాలనే తపనతో కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన ఓ నిరుపేద బిడ్డ ప్రేమ్ కుమార్. ఆంధ్రప్రదేశ్ 2025- మెగా డీఎస్సీలో జోనల్ 4( కర్నూల్, కడప, చిత్తూర్, అనంతపురం) జిల్లాలకు సంబంధించిన 56 పోస్టులకు గాను 5600 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా ఓపెన్ కేటగిరి 9 వ ర్యాంకుతో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ సోషల్ వెల్ఫేర్ గురుకులం లో ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా ప్రేమ్ కుమార్ ఉద్యోగం సాధించడం ఒక గొప్ప ఘనత గా చెప్పుకోవచ్చు. ఇది కేవలం ప్రేమ్ కుమార్ వ్యక్తిగత విజయం కాదు, ఇది ఒక నిరుపేద కూలి బిడ్డ ఆశల పల్లకీలో విజయానందం తల్లిదండ్రుల త్యాగానికి నిలయం,గ్రామ ప్రజల కళ్ళల్లో సంతోషం. నడిగడ్డలోని మారుమూల ఓ చిన్న గ్రామం షాబాద్ గ్రామం, ఇటిక్యాల మండలం విద్యార్థిని.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో తెలంగాణ రాష్ట్రం నుండి జోగులాంబ గద్వాల జిల్లా నుండి ధరఖాస్తు చేసుకోగా 9వ ర్యాంకు తో ఉత్తీర్ణత పొంది ఫిజికల్ ఎడ్యుకేషన్ ల్ (పిఈటి) టీచర్ గా ప్రభుత్వ ఉద్యోగం సాధించడం,జోగులాంబ గద్వాల జిల్లా యువతకు ఆదర్శంగా నిలిచాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ప్రేమ్ కుమార్ కుటుంబ సభ్యులు,ఆత్మీయ మిత్రులు,గ్రామ పెద్దలు ఆనందాన్ని వ్యక్తం చేసి ప్రేమ్ కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ...ఈ విజయంలో వెన్నంటి ప్రేరణగా నిలిచిన ప్రస్తుతం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండల ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు నా చదువు ప్రయాణంలో సహకరించి తోడ్పాటుగా నిలిచిన ప్రతి ఆత్మీయ గురువులకు మిత్రులకి శ్రేయోభిలాషులకు ప్రేమ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల అప్రమత్తంగా ఉండాలి

### - ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్

### - పోలీస్ అధికారుల ముందస్తు జాగ్రత్త చర్యలు



**లింగాల, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా ఏర్పడిన తుఫాన్ వల్ల ముసురుతో కూడిన భారీ వర్షాల నేపథ్యంలో మండల పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎస్ఐ వెంకటేశ్వర్ గౌడ్ సూచించారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే మార్గమధ్యంలో గల వాగుల వద్ద పోలీస్ పహారాను ఉంచి ప్రజలు వాగు దాటకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం అర్ధరాత్రి నుండి ముసురుతో కురుస్తున్న భారీ వర్షానికి, ఆదేవిధంగా రాబోయే రెండు రోజులపాటు భారీ వర్షాలు నమోదయ్యే అవకాశాలున్న దృష్ట్యా వాగులు, చెక్ డ్యామ్, కల్వర్ల వద్ద బార్కెట్లు వేసి రాకపోకలను నిలిపివేస్తూ సిబ్బందితో భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శితిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే ప్రజలు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడుగులు పడే అవకాశాలు ఉన్నందున ఎవరు చెట్ల కిందగాని కరెంట్ స్థాంభాల దగ్గర ఉండవద్దన్నా రు. వాతావరణ మార్పుల వల్ల విష జ్వరాలు ప్రభాలే అవకాశం ఉన్నందున అందరూ గోరువెచ్చని నీళ్లు తాగుతూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ స్తంబాలు, ట్రాన్స్ఫార్మర్లు వద్ద అప్రమత్తంగా ఉండాలని తడి చేతులతో వాటిని తాకరాదాని అయన వెల్లడించారు. చెక్‌డ్యాంలు, చెరువులు, వాగులు వద్దకు వెళ్లరాదనీ అవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రావద్దని కోరారు. సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు పోలీస్ లకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో సహకారం కోసం పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## పాలెం వెంకన్న దేవాలయంలో లక్ష్మీదేవి అవతారంలో దుర్గా అమ్మవారు



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం గ్రామం లోని శ్రీ అలర్మెలు మంగ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం దుర్గా అమ్మవారిని శ్రీ లక్ష్మీదేవి రూపంలో అలంకరించారు. ఈ సందర్భంగా రేణుగౌడ్ దంపతులు, నర్సింహ దంపతులు,కవిత దంపతులు అభిషేకం లో పాల్గొన్నారు. క్షీరాన్న ప్రసాదాన్ని భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు. సాయంత్రం కుంకుమార్చన అనంతరం లక్షదీపార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అలయ ప్రధాన అర్చకులు రామానుజాచార్యులు, జయంత్, శ్రీ పద్మావతి మాతృమండలి సభ్యులు రాజేశ్వరి, మంజుల, శారదా, పద్మ ఫ్రెండ్స్‌యూత్ సభ్యులు ఆనంద్ కుమార్, ఆనందుసింగ్.నర్సింహా, సన్నీ. లక్ష్మణ్, వెంకటేష్ మురళి, లిటిల్, మధుసూదన్, విఠల్ సింగ్, అల్లోజీ, నాగిరెడ్డి, దేవాలయ సిబ్బంది ఆర్. శివకుమార్ ,బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదవ రోజు అవతారంలో అమ్మవారు దర్శనం



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఐదవరోజు శుక్రవారం తెలకపల్లి మండలంలో పరిధిలోని రామ్ రెడ్డి పల్లి గ్రామంలో వైభవంగా కొనసాగాయి. రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో ప్రత్యేక మండపంలో కొలువుతీరిన దుర్గామాత అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా రామాలయం శివాలయం దగ్గర అర్చకులు భక్తులకు శ్రీకాంత్ శర్మఅను గ్రహించారు. మండల కేంద్రమైన తెలకపల్లితో పాటు వివిధ గ్రామాలలో మండపాలలో కొలువుతీరిన దుర్గ మాత విగ్రహాల వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించి పూజలు చేశారు. అమ్మవారి దీక్ష స్వీకరించిన యువకులు, చిన్నారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో వాసవి మాత దర్శనం



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని వాసవికన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలలో భాగంగా 5వ రోజు వాసవి మాతను ఉత్సవ కమిటీ మహాలక్ష్మి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహానికి అనేకమంది దంపతులు విశేషఅభిషేకాలు నిర్వహించారు అనంతరం పంచలోహ నవదుర్గ ఉత్సవ విగ్రహాలకు సామూహిక పూజలు నిర్వహించి ద్రవ్యాభిషేకం చేపట్టారు ఆలయ అర్చకులు సామూహిక పూజలు అనంతరం పూర్ణాహుతి లక్ష్మీ హోమం మహానీరాజనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివకుమార్ సభ్యులతో పాటు పట్టణ ఆర్యవైశ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్కపల్లి గ్రామానికి చెందిన యువకులు బిజెపిలో చేరిక



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట మండల పరిధిలోని పలకపల్లి గ్రామానికి చెందిన యువకులు శివ, మల్లేష్, రాకేష్,శ్రీధర్,నరేష్, జానీ, శ్రీకాంత్ లతో పాటు దాదాపు 20 మంది యువకులు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా మరియు అంత్యోదయ సిద్ధాంతం అమలు కావాలంటే బిజెపితోనే సాధ్యమని భావించి, శుక్రవారం భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజ్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిజెపి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తీరొక్క పూల సంబురం



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కున్సిలో మారెమ్మ అమ్మవారి దేవాలయ ఆవరణలో గురువారం ఐదవ రోజు అట్ల బతుకమ్మ సంబురం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఆడపడుచులందరు రంగురంగుల తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు చేపట్టి మొక్కులు చెల్లించారు. ఆనంతరం ఎంతో ఉత్సాహంగా ఆడపడుచులు, యువతులు, చిన్నారులు బొడ్డెమ్మలతో బతుకమ్మల చూట్టు దాండియా,నృత్యాలు చేసి ఆడిపాడారు. ఆనంతరం బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు అడ్డు తగిలితే భౌతిక దాడులు తప్పవు
## బీసీ పొలిటికల్ మండలం అధ్యక్షులు మహేందర్ నాయుడు



**మదనాపురం మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకొచ్చిన నేపథ్యంలో బీసీ వ్యతిరేకులు అడ్డు తగిలితే భౌతిక దాడులు తప్పవు ఖబర్దార్ బీసీ పొలిటికల్ మండలం అధ్యక్షులు మహేందర్ నాయుడు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ తమాషా ప్రకారం రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలకు మాత్రమే అవి అందని ద్రాక్షగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్‌కు కొందరు వ్యతిరేకులు హైకోర్టుకు వెళ్లడం సిగ్గుచేటని, ఇది తమ హక్కు అని,నోటికాడ ముద్ద లాక్కునే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

## శ్రీశ్రీ ధనలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న బాసు శ్యామల హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డు నందు అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా శ్రీశ్రీ ధనలక్ష్మి అమ్మవారి రూపంలో దర్శనం ఇచ్చిన దుర్గామాత ను బాసు శ్యామల హనుమంతునాయుడు దంపతులు దర్శించుకొని,అభిషేకం చేసి,ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి ఆశీస్సులను పొందారు. అనంతరం, బాసు శ్యామల హనుమంతు నాయుడు దంపతులను వేద పండితులతో ఆశీర్వదించి,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైండింగ్ రాములు, బీచుపల్లి, చక్రీధర్ రెడ్డి, డి.శేఖర్ నాయుడు. శ్రీ రాములు, చాకలి శ్రీనివాసులు, మరియు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మహా లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన అంబా భవానీ



**రాజోలి మేజర్ న్యూస్ :** రాజోలి మండల కేంద్రంలో శ్రీమాతా అంబా భవాని దేవాలయంలో శరన్నవరాత్రి పూజల సందర్భంగా ఈరోజు(శుక్రవారం) లక్ష్మీదేవిగా పూజలు అందుకున్నారు ఆలయంలో భక్తులు మహిళలు లలితా సహస్రనామాలు పారాయణం చేశారుతరువాత కుంకుమ అర్చనలు నిర్వహించి పసుపు కుంకుమలతో అమ్మవారికి వాయనం ఇవ్వడం కూడా జరిగిందిఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేటకు మహర్దశ

**మాగనూర్ మేజర్ న్యూస్ :** దేశంలోనే వెనుకబడిన జిల్లాగా నారాయణ పేట జిల్లా ఎంపికైన సందర్భంగా బిజెపి ఉమ్మడి మండలం ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వెనుకబడిన ప్రాంతాలుగా 100 జిల్లా పేర్లతో జాబితా రిలీజ్ చేస్తూ కేంద్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. రాబోయే ఆరేళ్ల వరకు జిల్లాలోని వ్యవసాయ అవసరాలకు యంత్రాలు,పరికరాలు, మిషనరీ ఇతర అవసరాలకు భారీగా కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రధాని మోదీ, పాలమూరు ఎంపీ అరుణమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీకి అరుణమ్మకు కృతజ్ఞతలు తెలిపిన బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి



**ధన్వాడ మేజర్‌న్యూస్:** కేంద్రం విడుదలచేసిన వెనుకబడిన జిల్లాల జాబితాలో వ్యవసాయ రంగంపరంగా నారాయణపేట ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతా ఎంపీ అరుణమ్మ కృషి వల్లే సాధ్యమైందంటున్న జిల్లా ప్రజలు తమ ప్రాంతం జిల్లా అభివృద్ధికి కృషి చేసిన ఎంపీ అరుణమ్మకు, కేంద్రం ప్రభుత్వం పెద్దలకు రుణపడి ఉంటామని ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**మద్దూరు మేజర్‌న్యూస్:** కొత్తపల్లిమండలంలోని గోకుల్‌నగర్ గ్రామానికి చెందిన బల్లెం కనకప్పకు మంజూరైన సీఎం సహాయనిది చెక్కును శుక్రవారం అందజేశారు వైద్యచికిత్స నిమిత్తం 30000 మంజూరు కాగా శుక్రవారం స్థానిక కాంగ్రెస్ నాయకులు బాధితుడికి అందజేశారు ఈ కార్యక్రమంలో భూషణ్,శేఖర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి. రాష్ట్రంతో పాటు నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావొద్దు. విద్యుత్ స్తంభాలను, కరెంట్ తీగలను, ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దు.రోడ్డుపై వెళ్లేటప్పుడు మ్యాన్ హోల్స్, డ్రైనేజీని గమనించి వెళ్లాలి.ఉదృతంగా ప్రవహించే చెరువులు వాగుల వద్దకు వెళ్ళవద్దు.కూలిపోయే స్థితిలో ఉన్న పాత గోడలను తాకకుండా, పాత ఇళ్లల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలి.వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కింద నిలబడటం,కూర్చోవడం చేయవద్దు.వర్షంలో పిల్లలను ఆడుకునేందుకు పంపించొద్దు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## జీఎస్టీ మేరకు వస్తువుల ధరలు తగ్గించాలి



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ రేట్ల ప్రకారం కిరాణా దుకాణాల్లో వస్తువుల ధరలు తగ్గించాలని సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కేంద్రం తగ్గించిన జీఎస్టీ రేట్లకు అనుగుణంగా వ్యాపారులు వస్తువుల ధరలు తగ్గించాలి. రేట్లు తగ్గించకపోతే ప్రజలంతా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు.

## పోలీస్ అన్న... నీకు సెల్యూట్



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సుధాకర్ చేసిన పనికి వాహనదారులు అభినందించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గద్వాల నుంచి మల్దకల్ కు వెళ్లే ప్రధాన రహదారిలో చెట్లు విరిగిపడడంతో కానిస్టేబుల్ సుధాకర్ రహదారి వెంట ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాడు. వీధి నిర్వహణలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అంకితభావం చూపిన కానిస్టేబుల్ సుధాకర్ ను పలువురు ప్రశంసించారు.

సూర్య
www.suryaa.com

శనివారం
27 సెప్టెంబర్ 2025

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్ :** వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో , అదనపు కలెక్టర్ పి. అమరేందర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇంచార్జ్ జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి యాదగిరి, డీఈఓ రమేష్ కుమార్, డీవైఎస్ఓ సీతారాం నాయక్, మిషన్ భగీరథ ఈఈ సుధాకర్ సింగ్, జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సిబ్బంది, కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అచ్చంపేట టౌన్ ఐ ఎన్ టి యూ సి అధ్యక్షులు గౌస్ పాష, బల్మూర్ మండల్ ఐఎన్టీయూసీ అధ్యక్షులు చందు నాయక్, తాలూకా కార్యదర్శి గోలి రాములు, బల్మూరు మండల ఉపాధ్యక్షులు రాజు, మహరాజ్, హనుమంతు, చింటూ తదితరులు పాల్గొన్నారు.

### తొలి భూ పోరాటానికి నాంది పలికిన దిశాలి చాకలి ఐలమ్మ
### వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు శుక్రవారం పెబ్బేరు మున్సిపాలిటీలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు నరసింహ, సూరన్న, జయన్న, పారిజాతం, దస్తగిరి, బాలయ్య, శ్రీకాంత్, రాముడు రాజు, కాంగ్రెస్ నాయకులు బుర్ర మోని రాములు. తుపాన్ యూనియన్ అధ్యక్షులు ఉషన్న, అల్లి బాబు. గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



**గండీడ్ మేజర్ న్యూస్:** చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గండీడ్ మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మల్లికార్జున్ రావు, ఎంపీడీవో హరిచంద్ర రెడ్డి, గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే. ఎమ్.నారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న గౌడ్, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బోరు కృష్ణయ్య, రజక సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్, నారాయణ, రాములు, శీనయ్య, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,చిట్యాల చాకలి ఐలమ్మ జయంతిని మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తదనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందు ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోవింద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వనజ కుమారి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి వెనుకబడిన తరగతుల్లో సామాజిక చైతన్యం రగిలించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. శుక్రవారం ధరూర్ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై,ఆమె విగ్రహానికి పూలమాలవేశారు. అనంతరం,వారిని కమిటీ సభ్యులు శాలువ కప్పి,మెమొంట్ ఇచ్చి ఘనంగా సత్కరించారు మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, బీచుపల్లి, రాజా రెడ్డి, వెంకటేష్ నాయుడు,సీత రాములు, అబ్రహం, డి.శేఖర్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, ఆంజనేయులు, చాకలి శ్రీనివాసులు, పరుష, వీరేష్, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో..




**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత, ధైర్య శాలి,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ కె. శంకర్ గారు, సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ. ఓ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆర్. ఐ వెంకటేష్, అన్ని పోలీస్ స్టేషన్ ల మహిళ అధికారులు, ఐటీ, డీసీ అర్బీ, ఎస్బి విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు పాటుపడుదాం ధరూర్ రవి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని టిపిసిసి సోషల్ మీడియా కో ఆర్డినేటర్, యువజన కాంగ్రెస్ గద్వాల తాలూకా జనరల్ సెక్రటరీ ధరూర్ రవి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ సి.శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ సవారన్న,కంసలి రవి, మల్లీ, కరం రవి,పరుశరాముడు, నరేంద్ర, సాయన్న ఉన్నారు.

### చాకలి ఐలమ్మ జయంతి సందర్బంగా నీవాళులు బిజెపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు

**దరూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో చాకలిఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహా ఆవిష్కరణలో పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం,



సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ అయ్యా, బిజెపి సీనియర్ నాయకులు దరూర్ కిష్టాన్న, రాం రెడ్డి, దాస్, గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, రజక సంగం నాయకులు సవరప్పా, రజక శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

### వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ విశిష్టమైన పాత్ర పోషించి, మహిళా చైతన్యం, ధైర్యసాహసాలు, బహుజన ఆత్మగౌరవానికి శాశ్వత ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. ఐ.డి.ఓ.సి. ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వీరనారి, పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా, ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి గౌరవ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, డీపీఓ నాగేంద్రం,ఏ.ఓ. భూపాల్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### కంకి కోసే కొడవలితో ఎదురు తిరిగిన వీరవనిత చాకలి ఐలమ్మ : మున్సిపల్ కమిషనర్ సీహెచ్ సైదులు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో తెలంగాణ సాయుద రైతాంగా పోరాటానికి పిడికిలి బిగించిన విరవనిత చాకలి ఐలమ్మజయంతి వేడుకలను మునిసిపల్ కమిషనర్ సిహెచ్ సైదులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మునిసిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, జూనియర్ అకౌంటెంట్ ఆఫీసర్ పరిమళ రాణి, సీనియర్ అకౌంటెంట్ ప్రదీప్ చంద్ర, టిపిబిఓ సాత్విక్, జూనియర్ అసిస్టెంట్ మహేష్, వార్డు ఆఫీసర్లు భరత్, మధు, రామకృష్ణ, పెద్దారెడ్డి, బిల్ కలెక్టర్లు లక్ష్మిరేఖ, నాగరాజు, మహేందర్ నాథ్, అడివన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ స్ఫూర్తితో పోరాటాలు చేయాలి

### విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విగ్రహానికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి,మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్,పటేల్ శ్రీనివాసులు, కపట్రాల వెంకట్రాములు, పాతపాలెం ఆనంద్ గౌడ్,బరాస ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ సవారన్న, సి.శ్రీనివాసులు రజక సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి

**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెలంగాణ స్థూపం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పగడాల యాదయ్య, పగడాల పాపయ్య, పగడాల శంకరయ్య, పగడాల సురేష్ బాబు,పగడాల లెనిన్, పగడాల జగదీష్, పగడాల ఆంజనేయులు, పగడాల ఆదిత్య వివిధ పార్టీ నాయకులు సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ చిరువేరు శ్రీనివాసులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జమ్మికింది బాలరాం గౌడ్, మాజీ సర్పంచ్ సవారి జంగయ్య గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి ఎసారపు అశోక్ గౌడ్, బీఆర్ఎస్ మండల నాయకులు కేశమని మధు గౌడ్, జెసిబి వెంకటయ్య గౌడ్, కందికంటి సీనయ్య గౌడ్, చక్కర మహేష్ గౌడ్, కాగుల కొండలయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ 130వ జయంతి ఉత్సవాలు

**ధన్వాడ మేజర్ న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర రజక సంఘం వారు ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. బస్టాండ్ ఆవరణలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు దగ్గర ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రతినిధులు వివిధ కుల సంఘాల పెద్దలు రాజకీయ నాయకులు యువజన సంఘం నాయకులు జిల్లా అధ్యక్షులు కే చంద్రశేఖర్ కార్యదర్శి పటేల్ నరసింహులు అధ్యక్షులు గంజిబట్టల బాలయ్య ధన్వాడ మాజీ ఎంపీటీసీలు సుంకు ఉమేష్ కుమార్ .జెట్రంగోవర్ధన్ గౌడ్. కాంగ్రెస్ నాయకులు చీరాల సుధాకర్ రెడ్డి రెహమాన్ ఖాన్ నిరటి రామచంద్రయ్య జట్రం లక్ష్మయ్య గౌడ్ ఆనంద్ గౌడ్ టీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ గౌడ్ వడ్ల శాంతి మల్లేష్ గౌడ్. రజక సంఘం నాయకులు కొండప్ప బాలప్ప పెద్ద నర్సింలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పీయులో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్ :** శుక్రవారం అడ్మినిస్ట్రేటివ్ భవనం పాలమూరు విశ్వ విద్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమానికి పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ హాజరై ప్రసంగించినారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఎస్సీఎస్టీ సెల్ డాక్టర్ నాగం కుమారస్వామి, ప్రిన్సిపల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్, డాక్టర్ డి.మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఏ కరుణాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ సిహెచ్ రవికాంత్, అడిషనల్ సిఓ ఈ డాక్టర్ శాంతి ప్రియ, జాయింట్ డైరెక్టర్ అకాడమిక్ ఆడిట్ సెల్ విజయలక్ష్మి సూపరింటెంట్ రాంపూర్ రవీందర్, నాన్ టీచింగ్ అధ్యక్షులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగస్తులు, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

**- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**

**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ఇటిక్యాల మండలంలోని ఉదండాపూర్ గ్రామంలో ఈరోజు తెలంగాణ ఉద్యమకారిణి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ గారి నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకు ముందు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో ఆమె చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు వెంకట్రాములు మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు,చిన్న రాముడు, అడవి ఆంజనేయులు, గోపాల్,దొడ్డన్న, మల్దకల్, ఆంజనేయులు, జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లకు అడ్డు తగిలితే ఖబర్దార్

**పెబ్బేరు మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో తీసుకొచ్చిన నేపథ్యంలో బీసీ వ్యతిరేకులు అడ్డు తగిలితే భౌతిక దాడులు తప్పవని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్ హెచ్చరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బీసీ తమాషా ప్రకారం రిజర్వేషన్లు అనుభవిస్తున్నప్పుడు బీసీలకు మాత్రమే అవి అందని ద్రాక్షగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్ కు కొందరు వ్యతిరేకులు హైకోర్టుకు వెళ్లడం సిగ్గుచేటని,ఇది తమ హక్కు అని,నోటికాడ ముద్ద లాక్కునే ప్రయత్నం చేస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. కోస్గి సీఐ సైదులు

**కోస్గి మేజర్ న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోస్గి సీఐ సైదులు ప్రజలకు పిలుపునిచ్చారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని ముశ్రీఫా వాగు, ముంగిమల్ల,భోగారం,కడం పల్లి,కొత్తపల్లి బిజ్జారం దగ్గర వాగులు పొంగిపొర్లుతున్నందున అక్కడి వరద పరిస్థితులను శుక్రవారం పరిశీలించారు. కూలి పనులకు వెళ్ళేవారు వర్ష సూచన తగ్గేవరకు పనులు మానుకోవాలని కోరారు. గృహ నిర్మాణ పనులు చేసే కూలీలు బయట పైఎత్తు పనులు చేయవద్దని,పట్టణాల్లో కొన్ని ప్రాంతాల్లో కాలనీలకు నీరు చేరే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అన్నారు.పిల్లలు సరదాగా ఈత కొట్టడానికి సెల్ఫీ ఫోటోలు దిగడానికి వాగుల వద్దకు వెళ్లరాదని తల్లిదండ్రులు పిల్లలను బయటకు పంపవద్దని ఆయన తెలిపారు.



## క్రీడా విద్యార్థులకు జెర్సీ అందజేసిన దండు రాములు

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో నిజామాబాదులో జరగబోయే కబడ్డీ పోటీలకు నారాయణపేట జిల్లా తరపున సెలెక్ట్ అయిన కబడ్డీ క్రీడాకారులకు దండు రాములు (కే డి ఆర్) క్రీడాకారులందరికీ కబడ్డీ కిట్స్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కర్లో ఏదో ఒక నైపుణ్యం ఉంటుంది దానిని మనం ఒక లక్ష్యంగా ఎంచుకొని విజయ దిశగా సాధించడమే లక్ష్యమని తెలిపారు.దండు రాములు ను పలువురు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడాకారుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సాయుధ పోరాట స్ఫూర్తి చాకలి ఐలమ్మ

## - జిల్లా ఎస్పీ. టి.శ్రీనివాసరావు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ వీర వనిత, ధైర్య శాలి,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు జిల్లా పోలీసు కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నిరంకుశ రజాకార్లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని,మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ.కె.శంకర్,సాయుధ దళ డిఎస్పీ. నరేందర్ రావు, కార్యాలయ ఏ.ఓ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆర్. ఐ వెంకటేష్, అన్ని పోలీస్ స్టేషన్ ల మహిళ అధికారులు, ఐటీ, డీసీ ఆర్బీ, ఎస్బి విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై కృష్ణదేవ

**ఊర్కొండ, మేజర్‌న్యూస్:** పండుగ సెలవులలో ఊరికి వెళ్లే ప్రజలు పోలీస్ శాఖ గుర్తించిన జాగ్రత్తలు పాటించాలని ఊర్కొండ ఎస్సై కృష్ణదేవ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవులను పురస్కరించుకుని గ్రామస్తులు చాలా వరకు వేరే ఊరికి వెళ్తుంటారని ఆ సమయంలో తమ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ప్రజలు జాగ్రత్తలు తప్పక పాటించాలన్నారు.నగలు,డబ్బులు ఇంట్లో పెట్టకుండా బ్యాంకుల్లో భద్రపరుచుకో వాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాల న్నారు. పండుగ సందర్భంగా గొర్రెలు, మేకలు దొంగతనాలు ఎక్కువ జరిగే అవకాశాలు ఉన్నాయని పెంపకందారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. దసరా సెలవుల్లో మీ పిల్లలు చెరువులు కుంటలు,వాగుల దగ్గరకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.




# వర్షానికి కూలిన ఇల్లు



**గండీడ్ మేజర్ న్యూస్:** శుక్రవారం తెల్లవారుజాము నుండి కురిసిన భారీ వర్షానికి పెద్ద వార్వాల్ గ్రామంలో నీరటి అంజలయ్య ఇల్లు శుక్రవారం ఉదయం 11 గంటలకు కూలిపోయింది. ఇంట్లో అందరూ ఉండగానే ఇల్లు కూలిపోయిన ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు.ఆర్ఐ యాసీన్ కూలిన ఇంటిని పరిశీలించారు. అధికారులకు నివేదిక అందజేయనున్నట్లు ఎమ్మార్వో మల్లికార్జున్ రావు తెలిపారు. వర్షాలు అధికంగా పడుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

## అప్రమత్తంగా ఉండాలి

**- రెవిన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లాలో కురుస్తున్న ఓమోస్తరు నుండి భారీవర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్, ఆర్.డి.ఓ, తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించి తగు సూచనలు చేశారు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, నీట మునిగే అవకాశం ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు గ్రామాలలో పాడుబడ్డ ఇళ్ళలో నివాసం వున్న వారిని, వర్షం వలన కూలిపోవడానికి సిద్ధముగా వున్న ఇళ్ళనుంచి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఎక్కడైనా చెరువులు నిండి ప్రవహిస్తే ప్రమాదపు సూచికలు ఏర్పాటు చేసి ఎవరు అక్కడికి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు అత్యవసరం పని వుంటే మాత్రమే బయటకు రావాలని సూచించారు.



# చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వీర నారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా మఖ్తల్ మినీ ట్యాంక్ బండ్ దగ్గర చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్టాపన కొరకు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు వాకిటి శేషగిరి హజరై పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని అన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, నైజాం పాలన విముక్తి కోసం, తెలంగాణ ప్రజల తెగువ, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక అన్నారు. ఈ కార్యక్రమంలో కట్ట సురేష్, బి గణేష్, బి రవికుమార్, రజక సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్, ఎల్లప్ప, కోస్గి నరసింహులు, మక్తల్ మండల రజక సంఘం నాయకులు పి.హనుమంతు, టి.నర్సిములు, పాండు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## దంచి కొడుతున్న వానలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** ఎడతెరిపి వర్షాలు కురుస్తున్న సందర్భంగా మహమ్మదాబాద్ మండల ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డి పత్రిక ప్రకటన రూపంలో తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్షాలు కురుస్తున్నందు వలన, కరెంటు పనిముట్ల దగ్గర చెరువులు వాగులు చేపలవేట కోసం ఎవరు వెళ్లరాదు గ్రామాల్లో డ్రైనేజీలు ఇంకుడు గుంతలు అలాంటి వాటి దగ్గర చిన్నపిల్లల్ని వెళ్లనివ్వకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వర్షాలు కురుస్తున్నప్పుడు పిడుగుపాటుకు గురికాకుండా చెట్లకింద ఉండరాదు. వరద ఎక్కువై చెరువు కట్టలు తెగడానికి సిద్ధంగా ఉంటే పోలీసు వారికి లేదా రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వాలన్నారు. దసరా పండుగ సందర్భంగా సెలవులలో మీ పిల్లలు ఇండ్ల వచ్చుంటారు కాబట్టి మీ పిల్లల కదలికలను మీరు గమనించాలి. అవసరం ఉంటే తప్పబయటికి వెళ్లొద్దు. ఏదైనా ప్రమాదాలు జరిగితే వెంబడే ఉన్నత అధికారులకు లేదా పోలీస్ సిబ్బందికి తెలుపలని. ఎస్ఐ, శేఖర్ రెడ్డి తెలిపారు.

## రైతు హక్కుల కోసం చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



**మహమ్మదాబాద్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తెలంగాణ ధీరవనిత, రైతు హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్ మాట్లాడుతూ," ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనకు ఎప్పటికీ మార్గదర్శకం. నేడు ఎక్కడైనా అన్యాయం జరిగితే మనం కలసికట్టుగా గర్జించి హక్కుల కోసం పోరాడాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు సి. రాములు, మాదరి కురువ కృష్ణ, చంద్రశేఖర్, అనంతయ్య గుప్తా, నాగరాజు, రమేష్, శివయ్య, రాములు, ఈశ్వర్, చందు, ఎండీ బాబా తదితరులు పాల్గొని మహనీయురాలికి ఘన నివాళులు అర్పించారు.

## స్కందమాత దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన జోగులాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ లోని శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలలో దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్కందమాత దేవి అలంకారంలో దర్శనం ఇచ్చిన జోగులాంబ అమ్మవారికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఐదవ రోజు స్కందమాత దేవి అలంకారంలో భక్తులకు జోగులాంబ అమ్మవారు. దర్శనం ఇచ్చారు. వీరికి ఆలయం కమీటీ సభ్యులు, దేవాదాయశాఖ సిబ్బంది పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా, తాలూకా, పట్టణ, మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## భవానీ మందిర్‌లో మహాలక్ష్మి రూపంలో అమ్మవారి దర్శనం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** దేవిశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రం దూల్ పేట అంబా భవానీ మందిరంలో శ్రీ దేవీ శ్రీ మహా లక్ష్మీ రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు.

# ఇది రోడ్డా లేక చెరువులా

### - రోడ్డు మరమ్మత్తులు చేయక పోతే రాస్తారోకో చేస్తాం




**రాజోలి మేజర్ న్యూస్ :** మనం చూస్తున్నటువంటి ఈ దారి వడ్డేపల్లి మండలం శాంతినగర్ నుండి రాజోలి మండల కేంద్రమైన రాజోలికి సంబంధించిన రహదారి అయినప్పటికీ ఈ దారి నుండి తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్ కు మరియు కర్ణాటక కు సంబంధించిన కొన్ని గ్రామాలకు ప్రధానమైన రహదారి ఈ దారి ఈ నుండి ప్రతిరోజు కొన్ని వందల ప్రైవేట్ వెహికల్స్ మరియు అదేవిధంగా స్కూల్ బస్సులు మరియు గవర్నమెంట్ బస్సులు తిరుగుతూ ఉంటాయి. మరియు ఈ మధ్యకాలంలో ఇసుక టిప్పర్లు సుమారు రోజుకు 100 నుండి 150 వరకు భారీ వాహనాలు ఎక్కువ బరువుతో ఉన్న వాహనాలు తిరగడం వలన రోడ్డు మొత్తం ఒకటిన్నర ఫీట్ నుండి రెండు ఫీట్లకు పైగాగుంతల మయంగా మారి పోయినది దీనికి సంబంధించిన అధికారులకు గాని మైనింగ్ డిపార్ట్మెంట్ వారు గానీ ఈ యొక్క రోడ్డు పరిస్థితి మీకు తెలియదా ఇంత గుంతల రోడ్డులో మీరు ఇసుక వాహనాలకు ఏ విధంగా పర్మిషన్లు ఇచ్చారు అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరగడానికి అవకాశం ఉన్నది కాబట్టి ఇప్పటికైనా భారీ ఇసుక వాహనాలను ఈ దారిలో రానివ్వకుండా అదేవిధంగా ఈ దారికి సంబంధించిన అధికారులు తక్షణమే రహదారి మరమ్మత్తులు చేయించని యెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోక ధర్నాలు కూడా చేయవలసి వస్తుందిఅని బిజెపి గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి అన్నారు.

## వర్షాలకు కూలిన ఇళ్ల బాధితులను గుర్తించాలి. ఆర్డిఓ బన్సీలాల్ నాయక్



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్ నాయక్ సమీక్షా గ్రామం రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు, ఎమ్మార్వో, గ్రామ రెవెన్యూ అధికారులతో కలిసి వర్షాల వల్ల ఏర్పడిన పరిస్థితులను ఆయన సమీక్షించారు. ఆర్డిఓ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇళ్ల బాధితులను రెవెన్యూ అధికారులు వెంటనే గుర్తించి నివేదికలను ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. మట్టి ఇళ్లలో నివసించే కుటుంబాలను సురక్షిత ప్రాంతాల్లోకి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిపిఓలు నష్టపోయిన ఇళ్లను స్వయంగా సందర్శించి పరిశీలించి సంబంధిత అధికారులకు వివరాలు అందజేయాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి అవతారంలో అమ్మవారి ఆభరణ శోభ!

### - భక్తుల తాకిడి, అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మవారి మండప పరిసరాలు జనసంద్రం



**వనపర్తి, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అమ్మవారు మహాలక్ష్మి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారు వెలసిన మండపాల దగ్గరికి భక్తులు పెద్ద ఎత్తున సందర్శిస్తూ, అమ్మవారి అలౌకిక సుందరరూపాన్ని దర్శించుకున్నారు. పుష్పాలతో, 50 రూపాయలు 100 రూపాయల నోట్లతో అలంకరించిన వైభవోపేతమైన దుస్తులతో, బంగారు ఆభరణాలతో మళచి మహాలక్ష్మి రూపంలో అమ్మవారు ముద్దుగుతుల్లారారు. భక్తుల సందడి ప్రసాద వితరణ. మండపాల దగ్గర ప్రాంగణంలో భక్తుల రద్దీకి తగ్గట్టుగా అన్నదాన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు. పులిహోర, శీలా పాయసం, చక్కెర పొంగల్ వంటి ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. వాలంటీర్లు చురుకుగా సేవలు అందించారు. వృద్ధులు, చిన్నారులు, మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి సాయంత్రం వేళలకు మహిళలు, బాలికలు సంప్రదాయ దుస్తుల్లో కొలాటాలు ఆడి, బతుకమ్మ పాటలతో సందడి చేశారు. స్థానిక కళాకారులు సంగీత నృత్యాలతో అలరించారు. అమ్మవారి జయజయకారాలతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోయింది. ఇలాంటి ఉత్సవాలు మానవీయత, ఆధ్యాత్మికత, సాంప్రదాయాలను ఉట్టిపడేలా చేస్తాయి. పూర్వీకుల సంస్కృతి జీవించడానికి ఇది మార్గం," అని వారు వెల్లడించారు. శాంతి భద్రతల ఏర్పాట్లు మెరుగుగా పోలీసు శాఖ చురుగ్గా వ్యవహరించి ట్రాఫిక్ నియంత్రణ, భద్రత తదితర వ్యవస్థలు పటిష్టంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు నిఘా పెట్టారు.

## విద్యార్థుల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు అధ్యాపకుల సమిష్టి కృషి అవసరం

### - ప్రిన్సిపాల్ భగవేణి నరసింహులు.



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ భగవేణి నరసింహులు మాట్లాడుతూ విద్యార్థుల చదువు, భవిష్యత్ రూపకల్పనలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, క్రమశిక్షణ పాటించి ఉన్నత లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలని ఆయన సూచించారు. విద్యార్థుల అభ్యాసంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పర్యవేక్షణ చేయడం ద్వారా మాత్రమే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని ప్రిన్సిపాల్ అన్నారు. అలాగే విద్యార్థులు సమాజంలో సకారాత్మక దృక్పథంతో ముందుకు సాగేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు కూడా చదువు పట్ల విద్యార్థుల్లో మరింత చైతన్యం కల్పించేందుకు సమిష్టి కృషి అవసరమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో పేట రైతాంగానికి మహర్దశ





**కృష్ణ మేజర్ న్యూస్ :** భారతదేశంలో వెనుకబడిన జిల్లాగా నారాయణ పేటను కేంద్ర ప్రభుత్వం గుర్తించడంతో రానున్న రోజుల్లో జిల్లా రైతాంగానికి మహర్దశ అని బీజేపీ జిల్లా నాయకులు సోమ శేఖర్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన క్రింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 అగ్రికల్చర్ అస్పిరేషనల్ జిల్లాల జాబితాలో భాగంగా తెలంగాణ నుంచి నారాయణ పేట జిల్లా ఉండటం శుభ పరిణామం అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీసుకున్న ఈ నిర్ణయంతో రాబోయే ఆరు ఏండ్ల వరకు జిల్లాలోని వ్యవసాయ అవసరాలకు, యంత్రాలు , మిషనరీ, వ్యవసాయ రుణాలు, ఆధునికరణకు భారీగా నిధులు కేటాయించడం పట్ల జిల్లా నాయకులు ,మాజీ అధ్యక్షులు, మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ,పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ , కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనేక సంక్షేమ పథకాలు అమలుతో పాటు దేశ అభివృద్ధే ధ్యేయంగా మోదీ సర్కార్ పనిచేస్తుందన్నారు.

# శక్తి పీఠంలో కుంకుమార్చన అన్నదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా కేంద్రములోని శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానం – శక్తి పీఠంలో శ్రీ దేవి శరన్నవ రాత్రి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా ఐదవ రోజు శుక్రవారం శక్తి పీఠం అధిష్ఠాన దేవత శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమంలో సునీత, కార్మ్ంగి ఆనంద్ కుమార్ దంపతులు, ప్రముఖ తెలుగు సీరియల్ నటిశిరీష పాల్గొన్నారు. శ్రీగాయత్రీ దేవికి అష్టోత్తర శతనామాలతో కుంకుమార్చన నిర్వహిం చారు పూజా క్రతువులు శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు ప్రముఖ కృష్ణ యజుర్వేద స్మార్త పండితులైన బ్రహ్మశ్రీ ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్నిహోత్రి మార్గదర్శనములో జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులు



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం బీఎస్పీ నాయకులు కొక్కు గౌతమ్ నివాళులు అర్పించారు. 1895లో వరంగల్ జిల్లా క్రిష్టాపురం గ్రామంలో జన్మించిన ఐలమ్మ, 1940%-%44 మధ్య రజాకర్లు, దేశ్ముఖుల అన్యాయాలకు వ్యతిరేకంగా రైతాంగ తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. పంట, భూమి నా ప్రాణం పోయాకే ఎవరికైనా దక్కుతుంది అన్న ఆమె ధైర్యవచనం నేటికీ స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొన్నారు.

# హమాలిలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అదనపు కలెక్టర్ శ్రీను



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పౌరసరఫరా లో పనిచేసే హమాలీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ ఎస్ శ్రీను తెలిపారు.దసరా పండుగ సందర్బంగా అదనపు కలెక్టర్ ఎస్ శ్రీను నారాయణపేట జిల్లా పౌర సరఫరాల సంస్థ లోని ఎం ఎల్ ఎస్ పాయింట్ లో పనిచేస్తున్న 36 హమాలీలకు దసరా పండుగ శుభాకంక్షలు తెలియజేశారు.ఈ సందర్భం గా హమాలిలు ఒక్కొక్కరికి రూ.7,500 హమాలీ బోనస్, హమాలీ యూనిఫామ్, ఒక్కొక్కరికి 6 మీటర్ల వస్త్రం, ఒక్కొక్కరికి రూ.900 స్వీట్ అలవెన్స్ పంపిణీ చేశారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ జానకి



**పాలమూరు మేజర్ న్యూస్:** రాబోయే మూడు రోజులు అతి భారీ వర్షాలున్నాయని, వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ డి. జానకి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వర్షాల కారణంగా జిల్లాలో వాగులు, వంకలు ఉద్ధృతంగా ప్రవహించే అవకాశం ఉందని, ప్రజల భద్రత కోసం పోలీసులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండేలా ఏర్పాట్లు చేశామని ప్రకటనలో పేర్కొన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో స్థానికపోలీస్ అధికారులకు, డయల్100కి లేదా పోలీస్‌కంట్రోల్ రూమ్‌నెంబర్ 8712659360కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ఉరుములు, పిడుగులు పడే సమయంలో చెట్ల క్రింద, ఓపెన్ ప్రదేశాల్లో నిలబడకూడదని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లు, గుడిసెలలో, మట్టి గోడల ఇళ్లలో నివసించే వారు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని తెలిపారు. బావులు, బోర్లు వద్ద తడిసిన విద్యుత్ బాక్స్‌లను చేతులతో తాకరాదని పేర్కొన్నారు. తడిగా ఉన్న విద్యుత్ స్థంబాలు, గోడలను తాకొద్దని, చెరువులు, కుంటలు దగ్గరకు వెళ్లొద్దని పేర్కొన్నారు. వాహనదారులు రహదారులపై నెమ్మదిగా వెళ్లాలని,డ్రైనేజి మాన్‌హోల్స్ తెరిచి ఉండే అవకాశం ఉన్నందున, రాత్రిపూట ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వరదల సమయంలో కల్వర్టులు, చిన్న బ్రిడ్జిల వద్ద వాహనాలతో దాటేందుకు ప్రయత్నించవద్దని తెలిపారు.

## ఐదవ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో దర్శనం వచ్చిన కాళికాదేవి



**దరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు 5వ రోజు వైభవంగా జరుగుతున్నాయి. కాళికాదేవి దేవాలయంలో శుక్రవారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు కిష్టాచారి విశేష పూజలు, లక్ష్మీ, హెూమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారికి నివేదన చేశారు.సాయంత్రం దేవాలయంలో కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో మహిళలు పాల్గొని నిర్వహించడం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత.తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,చిట్యాల చాకలి ఐలమ్మ జయంతిని చిన్న చింతకుంట మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కే ఎల్లన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ఎల్లన్న ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనమందరం పయనించాలని ఆయన తెలిపా.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ క్రాంతి కుమార్ గౌడ్ మండల గిర్ధవార్ అమీర్ అహ్మద్ జూనియర్ అసిస్టెంట్లు శివకుమార్ విష్ణు కంప్యూటర్ ఆపరేటర్ రాంబాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న వాగులు



**మహ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహ్మదాబాద్ మండలంలోని గాధిర్యాల్ గ్రామ పరిసరాలు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా గ్రామంలో కొత్తచెరువు ఊర చెరువు అలుగు పొంగిపొర్లాడంతో గ్రామానికి ఉన్న రహదారులు పూర్తిగా నీటితో మునిగిపోయాయి. గ్రామం నుండి బయటికి వెళ్లే బయటికి వెళ్లే మార్గాలు మూసుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామం నాలుగు దిక్కులుగా వాగులు ఉండడంతో పనుల కోసం లేదా వైద్య సేవల కోసం బయటికి వెళ్లా మాకు మార్గం లేదు గ్రామం నుండి గేటుకు వెళ్లే దారిలో ఒక వంతెన నిర్మాణం అత్యవసరంగా అవసరం.లేకపోతే,ప్రతి వర్షాకాలంలో ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు గుర్తించి గ్రామ ప్రజలకు ఇలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి ...



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అత్యవసర పనులు ఉంటేనే బయటకు వెళ్లాలని మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ఎవరు కూడా వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. రైతులు స్తంభాలను,కరెంట్ తీగలను, ట్రాన్స్ ఫార్మర్ ను తాకవద్దు.. డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్లపై వెళ్లేటప్పుడు మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలను గమనించండి. ఉధృతంగా ప్రవహించే చెరువులు, వాగుల వద్దకు వెళ్ళకండి ముఖ్యంగా కూలిపోయే స్థితిలో ఉన్న పాత ఇంట్లో, పాత గోడల పక్కన ఉండవద్దని తెలిపారు.

# కలెక్టరేట్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్ లో ఘనంగా జరిగాయి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా హాజరైన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో జయసుధ, డీపీఆర్ఓ ఎం.ఏ. రషీద్, సీ పీ ఓ యోగానంద్, జిల్లా వెనుక బడిన తరగతుల శాఖ ఉద్యోగులు, వసతి గృహ వార్డెన్లు, కలెక్టరేట్ ఉద్యోగు లు, రజక సంఘం అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్, సాయి బన్న, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కడంపల్లి రఘు, సాయిలు, సభ్యులు చంద్రశేఖర్ చంద్రశేఖర్, శేషు, అశోక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రామ్ రెడ్డిపల్లిలో కుక్కల బెడత నివారించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలో రా%శీ%రెడ్డి పల్లి గ్రామంలో కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. చాలా కాల%శీ%గా కుక్కల బెడదతో పలు అగచాట్లకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీధుల వెంట కుక్కలు చిన్నారులు, వృద్ధులు, తదితరులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి, ఇంటి నుంచి బయటకు రావాలంటేనే కుక్కల బారిన పడుతున్నామని, ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించు కోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా కుక్కల బెడదను నివారించాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయని చెప్తున్నారు.

# ఉప్పునుంతలలో సహకార సంఘం మహాజన సభ సమావేశం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహాజన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘ చైర్మన్ సత్త భూపాల్ రావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఏప్రిల్ నుండి సెప్టెంబర్ 25 వరకు జరిగిన సంఘ లావాదేవీలపై సమగ్రంగా చర్చించారు. అలాగే అక్టోబర్ 2025 నుండి మార్చి 31, 2026 వరకు అంచనా బడ్జెట్‌ను సభ ఆమోదించింది. కార్యక్రమంలో మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, సంఘం సీఈవో కొత్త రవీందర్రావు సూరం నారాయణరెడ్డి , వివిధ గ్రామాల డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు జాగ్రత్తలు తీసుకోవాలి ఎస్సై నరేష్ కుమార్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండలంలో నిరంతరంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పనులు ఉంటే తప్ప ఎవరు బయటకి వెళ్ళవద్దని ఎస్ఐ నరేష్ కుమార్ సూచించారు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని ఎవరు వాగులు దాటే ప్రయత్నం చేయవద్దు అన్నారు రైతులు స్తంభాలు కరెంటు తీగలను ఎవరు తాకవద్దని తెలిపారు కూలిపోయే స్థితిలో ఉన్న పాత ఇంట్లో పాత గోడల పక్కన రెండవది అని వర్షం వచ్చేటప్పుడు చెట్ల కింద నిలబడడం కానీ కూర్చోవడం కానీ చేయవద్దని పిడుగులు పడే అవకాశం ఉన్నదని అన్నారు

## ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకం

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రానున్న స్థానికసంస్థల (గ్రామపంచాయతీ) 2025, రెండవ ఆర్డినరీ ఎన్నికల నేపథ్యంలో ఆర్వోలు, ఏఆర్‌ఓలకు స్టేజ్ 1, స్టేజ్ 2 ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటుగాఅదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, కాబట్టి ఆర్వోలు అత్యంత జాగ్రత్తగా తమ ఎన్నికల విధులను నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కరదీపికలో ప్రతి ఒక్క పేజీని తప్పకుండా చదవి, అర్థం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం హ్యాండ్ బుక్ లో నిర్దేశించిన సూచనల మేరకే విధులను జాగ్రత్తగా నిర్వహించాలని తెలియజేశారు.ఎన్నికలప్రక్రియలో నామినేషన్లు, నామినేషన్లను అనుమతించడం, తిరస్కరించడం, స్క్రూట్నీ ప్రక్రియలు చాలా ముఖ్యమైనవని వివరించిన కలెక్టర్, ఇందులో ఆర్వోలు ఎంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఆర్వోలు ఎన్నికల నిర్వహణ ప్రక్రియలు ఇలాంటి తారతమ్యాలు లేకుండా, అత్యంత పారదర్శకత పాటించాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రామ మహేశ్వర్, టివోటి శ్రీనివాసులు, ఆర్వోలు, ఏఆర్‌వోలు, తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మీ అవతారంలో వాసవి మాత దర్శనం

### - రూ.1,11,11,1111లతో విశేష అలంకరణ



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా అయిదో రోజైన శుక్రవారం శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు రూ. 1,11,11,1111(అక్షరాల కోటి పదకొండు లక్షల పదకొండు వేల పదకొండు వందల పదకొండు రూపాయలతో ధనలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష అలంకరణలో అమ్మవారు దేదివ్యమానంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం అందులోనూ ధనలక్ష్మీ అవతారం, ప్రత్యేక అలంకరణ ఉండటంతో ఆలయానికి భక్తుల తాకిడి సైతం అధకంగానే ఉంది. ఆలయ అర్చకులు దంపతులతో ప్రత్యేక పూజలు చేయించారు. పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు, చిన్నారులు ఉత్సవమూర్తి వద్ద కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. మహా మంగళహారతి నీరాజనంతో ఆలయ అర్చకులు అమ్మవారిని భక్తి ప్రపత్తులతో కొలిచారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణ ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రములో నందు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ నూతన విగ్రహ ఆవిష్కరణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ మహిళల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్ విజయ్,డి.వై రామన్న, జిల్లా రజక సంఘం నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయక జీవితం, నేటి తరాలకు మార్గదర్శకం

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** సమాజంలో అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయక జీవితం నేటి తరాలకు మార్గదర్శకం అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి వివిధ బి.సి సంఘాల ప్రతినిధులతో కలిసి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సామాజిక సమానత్వం కోసం, అణచివేతకు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసారని అన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం ఒక వర్గానికే కాకుండా మొత్తం సమాజానికి స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఐలమ్మ ధైర్యసాహసాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం, సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారిణి ఇందిరబి, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ఎన్. ఐ.సి సమావేశ మందిరం లో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పూల మాల వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె .జనార్ధన్,ఇంచార్జి డి. ఎం.హెచ్ .ఓ పద్మజ, కలెక్టరేట్ ఏ. ఓ. సువర్ణ రాజ్,కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో ప్రమాదకరంగా మారిన రాజోలి

### - శాంతినగర్ రహదారి

### - ప్రాణనష్టం జరగకముందే అధికారుల స్పందన అవసరం



**జోగులాంబ గద్వాల జిల్లా, మేజర్ న్యూస్ :** అలంపూర్ నియోజకవర్గంలోని మండల కేంద్రమైన రాజోలి నుండి వడ్డేపల్లి మీదుగా శాంతినగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం అత్యంత దారుణ స్థితిలో ఉంది. వర్షాకాలం ప్రారంభమైన నాటి నుండి ఈ రహదారి పూర్తిగా దెబ్బతిని, ప్రతి అడుగూ ప్రమాదకరంగా మారింది. గుంతలు, మట్టి, నీరు, జారుడు పరిస్థితుల కారణంగా చిన్న వాహనాలకే కాదు పెద్ద వాహనాలు నడపడం కూడా అసాధ్యమవుతోంది. రాబోయే రోజుల్లో ఆర్టీసీ బస్సులు కూడా ఈ మార్గంలో కదలలేని స్థితి తలెత్తనుందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలువురు బైక్ రైడర్లు, ఆటో ప్రయాణికులు జారిపడి గాయపడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. చిన్న పిల్లలు, విద్యార్థులు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఈ మార్గం మీద ప్రయాణించే ప్రతిసారీ ప్రాణభయంతో ముందుకు సాగుతున్నారు. మరీ ముఖ్యంగా ఆరోగ్య అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వాహనాలు సకాలంలో రాకపోవడం వల్ల ప్రాణ నష్టం సంభవించే అవకాశం మరింత పెరుగుతోంది. ప్రజల ప్రాణాలను రక్షించడానికి వెంటనే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు చెబుతున్నారు. రాజోలి మండల కేంద్రం ఒక ముఖ్యమైన వాణిజ్య స్థలం. ఇక్కడి రైతులు తమ పంట ఉత్పత్తులను గద్వాల్, కర్నూలు, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాలకు తీసుకెళ్లడానికి ఈ రహదారినే ఉపయోగిస్తారు. కానీ రహదారి దెబ్బతినడం వల్ల పంట సరఫరాలు ఆలస్యం అవుతున్నాయి. అలాగే వ్యాపారులు, రోజు వారీ కూలీలు, ఉద్యోగులు తమ జీవనాధారానికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే స్థానిక ఆర్థిక వ్యవస్థనే దెబ్బతీస్తుందని హెచ్చరిస్తు న్నారు. ప్రజల సమస్యలు రాజకీయాలకు అతీతంతంగా ఈ సమస్యను కేవలం ప్రజల ప్రాణ రక్షణకే తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికార పార్టీకి చెందిన అలంపూర్ నియోజకవర్గ ప్రస్తుత మరియు మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలతో కలిసి నిలబడి జిల్లా అధికారులను ఒత్తిడి చేయాలని కోరుతున్నారు. గద్వాల్ జిల్లా కలెక్టర్ సంతోష్ కుమార్ మా రాజోలి మండల ప్రజలందరి తరపున విజ్ఞప్తి "ఈ సమస్యను నిర్లక్ష్యం చేయకండి. ఒకవేళ రోడ్డు పరిస్థితి కారణంగా ఎవరైనా ప్రాణాలు కోల్పోతే దానికి ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుంది. కాబట్టి ఆలస్యం చేయకుండా అత్యవసర నిధులను వినియోగించి తక్షణమే రహదారి మరమ్మతులు ప్రారంభించాలి. శాశ్వతంగా పరిష్కారం చూపేలా కొత్త రహదారి నిర్మాణాన్ని కూడా ప్రాధాన్యతగా పరిగణించాలి," అనిగ్రామప్రజలు విజ్ఞప్తి చేశారు. వర్షాకాలంలో ఈ రహదారిపై ప్రయాణించడం ప్రజలకు భయంకరంగా మారింది. స్కూల్, కాలేజ్ పిల్లలు ప్రతిరోజూ ఈ మార్గంలో పడుతున్న ఇబ్బందులు, గర్భిణీ స్త్రీలను ఆసుపత్రులకు తరలించే సమయంలో ఎదురవుతున్న కష్టాలు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు అంబులెన్స్ ఆలస్యం అవుతున్న పరిస్థితులు ఇవన్నీ ప్రజల రోజువారీ జీవితాన్ని దుర్భరంగా మార్చాయి. ప్రజలు ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి, తమ సమస్యలకు పరిష్కారం వస్తుందని ఎదురుచూస్తున్నారు. కాబట్టి రాజకీయ నాయకులు, అధికారులు, జిల్లా పాలక యంత్రాంగం %-% అందరూ కలిసికట్టుగా వెంటనే స్పందించి రహదారి పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని, ప్రజలకు సురక్షిత ప్రయాణం కల్పించాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

## ఊరిలోకి వస్తున్న పొలాల వరద నీరు : పట్టని అధికారులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పొలాల గుండా ప్రవహించే వరద నీరు ఊరిలోకి ప్రవేశించి రాక పోకలకు ఇబ్బంది కలిగిస్తున్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎంతకు పట్టించు కోకపోవడం విడ్డూరంగ మారింది, మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు కురిసిన భారీ వర్షంతో సమీప పొలాల నుంచి వరద నీరు వీధుల వెంట ప్రవేశించింది, కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంటుంది, ఈ సమస్యను కార్యదర్శి తదితర అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు, గ్రామస్తులు రాకపోకలకు అడ్డంగా నిలిచినా వరద నీటిలో వరి నారు నాటి నిరసన తెలిపారు, పొలాల నుంచి కొందరు రైతులు వంద నీటిని ఊరిలోకిదారి మన్నిస్తుండడం సరైన పద్ధతి కాదన్నారు, వర్షం వచ్చిన ప్రతిసారి ప్రజలు రాక పోకలకు తీవ్ర అసౌకర్యానికి గురవుతూ ఆవే దన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యల ద్వారా పొలాల నుంచిఊరిలోకి వరదనీరురాకుండా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు ఊరిలోకి దారి మళ్లీస్తుండడం సరైన పద్ధతి కాదన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్
జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, ఉండవెల్లి, వడ్డేపల్లి, గట్టు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757